


SHIVA SURYA TELUGU DAILY

# శివసూర్య

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక


శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.

కర్నూలు సంపుటి : 03, సంచిక : 71 చీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూ/ ఆదివారం - 14- డిసెంబర్ - 2025

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## ఉప్పల్ స్టేడియంలో మెస్సీతో మ్యాచ్..

# గోల్ కొట్టిన రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందరరేగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్‌ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు







ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు. మెస్సి జట్టుపై 3-0 గోల్స్‌తో సింగరేణి ఆర్‌ఆర్ జట్టు విజయం సాధించింది. విన్నర్, రన్నరప్ జట్ల సభ్యులకు మెస్సి, సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ ట్రోఫీలు అందించారు. మ్యాచ్ సందరరేగా.. ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన లేజర్ షో ఆకట్టుకుంది. రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ మ్యూజికల్ ఈవెంట్ అభిమానులను అలరించింది.



# ఏపీలో స్థానిక ఎన్నికలు..

సంక్రాంతి తర్వాత అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు ప్రారంభమయ్యే అవకాశం

రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియను పలు దశల్లో నిర్వహించాలి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల పర్వం త్వరలో ప్రారంభం కానుంది. సంక్రాంతి తర్వాత అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియను పలు మిగతా.. 2లో




### నా ఉన్నతికి కారణం ఉపాధ్యాయులే..

## విద్యతో పాటు విలువలు ముఖ్యం

- మంగళగిరి డాన్ బాస్కో పాఠశాల స్వర్ణోత్సవాలకు హాజరైన మంత్రి లోకేశ్

అమరావతి: విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, మానవతా విలువలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి తన ఉపాధ్యాయులే కారణమని ఆయన గుర్తుచేసుకున్నారు. మంగళగిరిలోని డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వరో?త్సవ వేడుకలకు లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన పాఠశాల ఆవరణలో స్వరో?త్సవ శిలాఫలకాన్ని, నూతన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. "డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ. అనాథలకు అండగా నిలుస్తూ, ఇల్లు లేని వారికి నీడ కల్పిస్తూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతున్న గొప్ప వ్యవస్థ ఇది. 50 ఏళ్ళుగా దివ్యాంగులకు అండగా నిలుస్తూ వారి పురోభివ ృద్ధికి క ృషి చేస్తోంది" అని ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 35 పాఠశాలల ద్వారా విద్యతో పాటు విలువలను అందిస్తోందని కొనియాడారు. మిగతా.. 2లో


2లో

## 'షాక్ అయ్యాను'..

### మెస్సీ కార్యక్రమంపై మమతా క్షమాపణలు

- ★ సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగిన ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందన్న మమత
- ★ స్టేడియంలో పరిస్థితి చూసి తాను వెనుదిరిగానన్న మమతా బెనర్జీ
- ★ మెస్సీకి, క్రీడాభిమానులకు క్షమాపణ చెప్పిన మమతా బెనర్జీ

కోల్‌కతా: కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో (శనివారం) ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ లియోనెల్ మెస్సీ కార్యక్రమంలో జరిగిన గందరగోళంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఎక్స్' పోస్ట్‌లో ఆమె.. మిగతా.. 2లో


2లో

### తిరువనంతపురంలో

## బీజేపీ చారిత్రాత్మక విజయం..

- స్పందించిన మోదీ, శశిథరూర్
- క్షేత్రస్థాయిలో కార్యకర్తల క ృషి వల్లే బీజేపీ గెలిచిందన్న మోదీ
- కేరళ అభివ ృద్ధి బీజేపీతోనే సాధ్యమని ప్రజలు విశ్వసించారని వ్యాఖ్య

ఢిల్లీ: తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది కేరళ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన మలుపు అని ఆయన అభివరించారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా అధికారంలో మిగతా.. 2లో

## కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలి

- పంచాయతీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఈటల రాజేందర్
- స్థానిక ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయన్న ఈటల



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. స్థానిక ఎన్నికలు సహజంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా ఉంటాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ 50 శాతం సీట్లు మిగతా.. 2లో

## రామేశ్వరం కేఫ్‌లో కలిసి టిఫిన్ చేసిన కేటీఆర్, అఖిలేశ్ యాదవ్

మధ్యాహ్నం రామేశ్వరం కేఫ్‌కు చేరుకున్న ఇరువురు నేతలు


2లో

కేటీఆర్, అఖిలేశ్‌లకు ఘన స్వాగతం పలికిన కేఫ్ యజమాని

ఆహార పదార్థాలు అదుర్స్‌గా ఉన్నాయంటూ యజమానికి ప్రశంస


2లో

## కాంగ్రెస్‌కు 57.32% సీట్లు

### తొలిదశ పంచాయతీ ఎన్నికల్లో

## 30 జిల్లాల్లో మెజారిటీ స్థానాలు

హైదరాబాద్: మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలతో కలిపి కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,425 స్థానాల్లో విజయం సాధించారు. మొత్తం 4,230 స్థానాలకుగాను ఆ పార్టీ 57.32 శాతం గ్రామ పంచాయతీలను దక్కించుకుంది. భారత రాష్ట్ర సమితి (భారాస) బలపరిచిన అభ్యర్థులు 1,168 స్థానాలు(27.6%) గెలిచారు. భాజపా 189 (4.5%) స్థానాలలో విజయం సాధించింది. సీపీఎం 24(0.54%) సీట్లు, సీపీఐ 23(0.57%) స్థానాలను గెలుచుకుంది. స్వతంత్రులు 401 స్థానాలు (9.47%) పొందారు. ఎన్నికలు జరిగిన 4,230 గ్రామాల్లో ఓట్ల లెక్కింపు తుది ఫలితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది.

కాంగ్రెస్ నివేదికలో 60.69 శాతం...

ఏకగ్రీవాలతో కలిపి తమ పార్టీ మద్దతుదారులు 60.69 శాతం స్థానాలను సాధించారని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. దీని ప్రకారం మొత్తం 2,567 పంచాయతీలను కైవసం చేసుకున్నట్లు ఆ పార్టీ తెలిపింది. సిద్దిపేట మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ కాంగ్రెస్ హవా నడిచింది. అత్యధికంగా ఆ పార్టీ నల్గొండ జిల్లాలో 211 సర్పంచి స్థానాలను గెలిచింది. మిగతా.. 2లో

# నేడు రెండో దశ పంచాయతీ ఎన్నికలు

**ఈ ఐదు గ్రామ పంచాయతీల్లో ఆదివారం ఎన్నికలు జరగవు.. ఎందుకంటే?**

మొత్తం 4,332 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు

415 గ్రామాల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవంగా నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణలో గ్రామీణ రాజకీయాలకు కీలకమైన రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వాతావరణం నెలకొంది. అధికారులు పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేయగా, గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్నారు. బ్యాలెట్ పేపర్లు, బాక్సులు, ఇతర అవసరమైన పరికరాలు సక్రమంగా ఉన్నాయా అనే అంశంపై అధికారులు ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. మిగతా.. 2లో


2లో

## స్టార్టప్‌లకు ఆటా ప్రోత్సాహం..

- ఐఐటీ హైదరాబాద్‌లో ఘనంగా పిచ్‌డే వేడుకలు..!
- ఉత్తమ స్టార్టప్‌లకు నిధుల అవకాశాలు, మెంటార్షిప్, పరిశ్రమల అనుసంధానం కల్పించడమే లక్ష్యం
- స్టార్టప్‌లను ప్రోత్సహించడం, వాటికి నిధులు, దిశ నిర్దేశం అందించడం, గ్లోబల్ నెట్‌వర్క్‌ను నిర్మించడం లక్ష్యం

## బలవంతపు వసూళ్లు చేస్తే జైలే..

- ట్రాన్స్‌జెండర్లకు సీపీ సజ్జనార్ వార్నింగ్


2లో

- చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ
- అమీర్‌పేటలో సుమారు 250 మందితో పోలీసుల సమావేశం

## ఓటెయ్యకపోతే నా డబ్బులు తిరిగివ్వండి ప్లీజ్

పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయిన ఓ సర్పంచి అభ్యర్థి..


2లో

భారత రాష్ట్ర సమితి మద్దతుతో సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసిన కల్లూరి బాలరాజు..

ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జక్కుల పరమేశ్ 450 ఓట్ల మెజార్టీతో విజయం

## డ్రైనేజీ లేక మురుగులో మునిగిన గాజులపేట. ప్రజల జీవితం ప్రమాదంలో: బీజేపీరాంచద్రారెడ్డి.



అయిజ,శివసూర్య, డిసెంబర్ 13:ప్రజల ప్రాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యపు దాడి.పొరపాటున చిన్నిపిల్లలు డ్రైనేజీ లో పడితే పూర్తిగా మునుగే ప్రమాదం.భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు గాజులపేట ప్రాంతాన్ని జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ,అయిజ గాజులపేటలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచి, ప్రజల జీవితం తీవ్ర ప్రమాదంలో పడింది. నిలిచిన మురుగు నీటివల్ల దోమలు విపరీతంగా పెరిగి, డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఆందోళనలో జీవిస్తున్నారు. పొరపాటున చిన్న పిల్లలు మురుగు నీటిలో పడితే మునిగిపోయే ప్రమాదం కూడా అధికంగా ఉంది.గాజులపేట పరిస్థితి చూస్తే పాలకుల నిర్లక్ష్యం ఎంత దారుణంగా ఉందో స్పష్టంగా తెలుస్తోంది. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశాయి. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేని ప్రభుత్వాలు, పన్నులు మాత్రం క్రమం తప్పకుండా వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నాయి. ఇది ప్రజాపాలన కాదు. ప్రజా వంచన పాలన.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ నిర్లక్ష్యాన్ని భారతీయ జనతా పార్టీ సహించదు. గాజులపేటలో తక్షణమే పూర్తి స్థాయి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి, నిలిచిన మురుగు నీటిని తొలగించి, దోమల నివారణ చర్యలు చేపట్టాలి. లేకపోతే ప్రజలతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతాం. అని అన్నారు.అనంతరం కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వం ఇప్పటికైనా తన నిర్లక్ష్య వైఖరిని వీడి, అయిజ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సంబంధిత మున్సిపాలిటీ అధికారులను, ప్రజాప్రతినిదులు ప్రజల కోసం పరిష్కరించాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజల కోసం ప్రజల తరఫున, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, మను రెడ్డి, ఖుషి, తిమ్మప్ప, ఆంజనేయులు, దాసరి ఈరన్న తదితరులు పాల్గొన్నారు

## : మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ అంతిమయాత్ర.



జోగులాంబ గద్వాల,శివసూర్య, డిసెంబర్13:ఆత్మీయ మిత్రుడు ప్రతాప్ గౌడ్ పాడే మోసిన ఎమ్మెల్యే.శోక సముద్రంలో అభిమానులు.గుండెపోటు తో అకాల మరణం చెందిన,గద్వాల మాజీ ఎంపీపీ కీ.శే అల్వాల ప్రతాప్ గౌడ్, అంతిమ యాత్ర ఆయన స్వగ్రామం లో జరుగగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గట్టు తిమ్మప్ప, పాల్గొని తన ఆత్మీయ మిత్రుడి పాడే మోస్తూ కన్నీంటి పర్వాంతమయ్యారు. అశేష అభిమానులు కుటుంబ సభ్యుల మధ్య ఆయనఅభిమానులు కుటుంబ సభ్యుల మధ్య ఎంపీపీ చివరి అంకం ముగిసింది.


## దేవాదాయశాఖ ప్రామాణిక నిర్వహణ విధానాల ప్రకారం దేవాలయాలను నిర్వహించాలి

**దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలను మెరుగుపర్చాలి**

**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



కర్నూలు,శివసూర్య,డిసెంబర్ 13 :దేవాదాయ శాఖకు ప్రామాణిక నిర్వహణ విధానాలు వేదమంత్రాలతో సమానమని, ఆ మేరకు దేవాలయాలను నిర్వహించి శాఖ అభివృద్ధికి కృషి చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు లో డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కర్నూలు, నంద్యాల జిల్లాల దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...భక్తుల నుండి ఫిర్యాదులు రాకుండా దేవాలయాల్లో సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో



ఇచ్చిన వాగ్దానాల మేరకు అర్చకులకు,వేదపండితులకు, ధూప, దీప, నైవేద్యాలకు, మరమ్మత్తులకు ప్రభుత్వం ఖర్చు చేస్తున్న విధానాలపై ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతోందన్నారు. దేవాలయ పునర్నిర్మాణ పనులు, అసంపూర?ంగా మిగిలిపోయిన నిర్మాణాల మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దేవాలయాల ఆదాయ వనరులను,ఆస్తులను పరిరక్షించే చర్యలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. దేవాలయ ప్రాంగణాలలో చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని, పారిశుద్ధ్య చర్యల్లో లోపాలు లేకుండా సమర్థవంతంగా చేయాలని మంత్రి ఆదేశించారు. శ్రీవాణి నిధుల ద్వారా దేవాలయాల నిర్మాణం కోసం తగిన ప్రతిపాదనలు పంపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్ , కమిషనర్ రామచంద్ర మోహన్ లు మాట్లాడుతూ...దేవాలయాల్లో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవలు, ప్రసాదంలో నాణ్యత, పారిశుద్యం తదితర అంశాల్లో ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని, పండుగ రోజుకు, విశిష్ట దినాలలో దేవాలయాలను చక్కగా అలంకరించాలని సూచించారు. దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్ లాల్ , కమిషనర్ రామచంద్ర మోహన్ , రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్ , డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, సూపరిండెంట్ ఇంజనీర్ సతీష్ , అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి , మద్దిలేటి స్వామి ఈవో రామాంజనేయులు , మహానంది , ఉరుకుంద ఈరన్న తదితర దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు,ఇంజనీర్లు తదితరులు హాజరయ్యారు.

## పశ్చిమ ప్రాంత అభివృద్ధికై ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలి



ఎమ్మిగనూరు,శివసూర్య,డిసెంబర్ 13: ఆదోని జిల్లా సాధనకై ఎమ్మిగనూరులోశనివారం విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాల్గవ రోజు రిలే నిరాహార దీక్షల ను వివిధ సంఘాలు నాయకులు సిపిఐ కార్యదర్శి రంగన్న సిపిఎం కార్యదర్శి సత్యన్నా డిటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్, రఘు గారు దీక్షలో కూర్చున్న విద్యార్థి నాయకులు మరియు నాయకులు గణేష్,బతుకన్న ,శేఖర్, ఉదయ్ కాజా కృష్ణ అఫ్రిది రఘు సందీప్, అశోక్,నల్లారెడ్డి లకు పూలమాల,కండువా దీక్షలను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి మద్దతుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ , ఎమ్మిగనూరు ఉపాధ్యాయ సంఘం ఎమ్మిగనూరు మద్ధతూ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్స్





అసోసియేషన్ అధ్యక్షులు శిల్ప మేడం, కార్యదర్శి డాక్టర్ కార్తీక్, రాయలసీమ దశాబ్దకాల ఉద్యమ నాయకుడు నగన్నా గారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోని కర్నూల్ లోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లాగా ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని , పశ్చిమ ప్రాంతమైన పత్తికొండ ఆలూరు ఆదోని మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గాల లొ విద్యార్థులు మేధావులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు అనేక ఉద్యమాలు చేస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేస్తుందని వారు అన్నారు , మరియు ఆదోని జిల్లాగా ప్రకటిస్తే ఐదు నియోజకవర్గలకు విద్య , వైద్యం సాగు త్రాగునీరు పరిశ్రమలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేసి పశ్చిమ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించాలని ఆర్డీఎస్ కుడి కాలువ, నుండి 40 వేల ఎకరాల నీరు అందుబాటులోకి వస్తుంది అని గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులు సాగునీరు తాగునీరు అందుబాటులోకి రావాలన్నా పరిశ్రమల ఏర్పాటు యువతకు ఉపాధి పరిపాలన వికేంద్రీకరణ కై అక్షరాస్యత కలగాలని ప్రజలకు విద్యా వైద్యం పరిపూర?ంగా అందుబాటులోకి రావాలంటే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలనివారు అన్నారు లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నామని అని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మాల కొండయ్య, డాక్టర్ రేఖ, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ మనోజ్, డాక్టర్ హేమంత్, డాక్టర్ ఫయాజుద్దీన్, డాక్టర్ శ్రీనివాస్ డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు గోరంట్ల చంద్రశేఖరు వెంకట రాముడు ఈశ్వర్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి నాగన్న చిన్న వీరేష్ రవీంద్ర,సిపిఐ రంగన్న,%సత్తన్న, బాబు రాజ్,బుడగ జంగాల దస్తగిరి,

## శ్రీశ్రీశ్రీ వరాల తిమ్మప్ప స్వామి కళ్యాణ మహోత్సవం ఊరేగింపు ఉత్సవంలో పాల్గొన్న జిల్లా ప్రెసిడెంట్ ఆచార్య చక్రవర్తి చార్యులు



ఐజ, శివసూర్య,డిసెంబర్ 12: .జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం చిన్నతాంద్రపాడు మధ్యలో వెలసినటువంటి శ్రీశ్రీశ్రీ వరాల తిమ్మప్ప స్వామి మహోత్సవంలో పాల్గొన్న రాయచూరు నివాసులు తుప్పత్రాల తిమ్మయ్య సతీమణి అశోక్ శెట్టి వెంకటేష్ వేణు శెట్టి దంపతులు శేఖర్ శెట్టి మీట్టదొడ్డి శ్రీనివాసులు రెడ్డి తనగల చిన్నయా తాత కళ్యాణ మహోత్సవంలో పాల్గొని మాల మార్పిడి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వామివారికి కాగులు వండి భక్తుల యొక్క దాసంగం నివేదన చేయడం జరిగింది అంగరంగ వైభవంగా వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణం నిర్వహించి మాల మార్పిడి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్సంగత్వం నిర్వహించడం జరిగింది చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని నిలబెట్టాల్సిన అవసరం సనాతన ధర్మానికి తోడ్పాటు అందించాలని వచ్చినటువంటి భక్తాదులకు తెలియజేయడం జరిగింది విగ్రహాలను అంగరంగ వైభవంగా ఊరేగింపు చేయడం జరిగింది మిట్టదొడ్డిశ్రీనివాసరెడ్డి భజన భక్త బృందం వరాల తిమ్మప్ప స్వామి దగ్గర అదుతేంగా భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి కళ్యాణోత్సవం.



అయిజ,శివసూర్య,డిసెంబర్ 13: మార్గశిర మాసం బహుళ నవమి శనివారం సందర్భంగా శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా, గుర్రాజాచార్యులు, అనంత ఆచార్యులు, పవమానాచార్యులు ప్రవీణాచారి,మధ్వాచారి, పురోహితులు, వీరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి వారి జాతర మహోత్సవం, రామ పెద్దల సహాయ సహకారాలతో



ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. ప్రభోత్సవం నిర్వహించుటకు గ్రామ కమిటీ పెద్దలు గ్రామస్తులు, ఏర్పాట్లను చ్చేశారు. దశమి సందర్భంగా స్వామి వారి దశమి సందర్భంగా రథోత్సవం రేపు జరుపుటకు నిశ్చయించారు. తెలంగాణ రాయలసీమ మరియు మహారాష్ట్ర నుంచి, బొంబాయి, బెంగళూరు, పూనా, గుల్బర్గా, హైదరాబాద్ కర్నూలు

తదితర ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి మొ క్కులు తీర్చుకుంటున్నారు. కోరిన కోరికలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి.జాతర సందర్భంగా స్వామివారి సేవకు అందరూ పాల్గొంటూ, తమ భక్తిని చాటుకుంటున్నారు.

## సేవా తత్పరుడు దివ్యాంగుడు లింగన్నకు ఘన సన్మానం





ఎమ్మిగనూరు,శివసూర్య,డిసెంబర్ 13: ప్రపంచ దివ్యంగుల దినోత్సవం శుభ సందర్భంగా దివ్యాంగులు దిగ్విజయ సారథులే అంటూ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి కర్నూలు జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కన్వీనర్ లింగన్నను ఘనంగా సన్మానించి వీరు సకలాంగుల వలె సామాజిక రాజకీయ సంక్షేమ విద్య వైద్య ఉపాధి అన్ని రంగాలలో ఏమాత్రం తీసుకోరు అంటూ కర్నూలు డీఎస్పీ పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున లింగన్నకు మేమున్నాము అంటూ ప్రోత్సహించారు, బడి బయట పిల్లల కోసం నిత్యం కృషి చేస్తున్న లింగన్నను రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ జి నారాయణస్వామి ప్రత్యేకంగా అభినందించారు .ఈ కార్యక్రమంలో దివ్యాంగులు సోదరులు ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మొక్కజొన్న సీడ్ తో మోసపోయిన రైతులను ఆదుకోవాలి

**- అధిక దిగుబడి సాకుతో కావేరి నకిలీ మొక్కజొన్న సీడ్ ఇచ్చి రైతులను మోసం చేసిన డీలర్,సబ్ డీలర్ లను తక్షణమే అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి...... సిపిఐ**





ఎమ్మిగనూరు,శివసూర్య,డిసెంబర్ 13: గోనెగండ్లలో అమాయకుల రైతులను ఆసరాగా చేసుకొని అధిక దిగుబడి సాకు పేరుతో కావేరి నకలి మొక్కజొన్న సీడ్ ను ఇచ్చి రైతులను మోసం చేసిన డీలర్ నబిషా మరియు సబ్ డీలర్ మహేష్ లను తక్షణమే అరెస్టు చేసి క్రిమినల్ కేసులను నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్న జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు తెలిపారు.అనంతరం ఎమ్మిగనూరు సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గోనెగండ్ల లో మొక్కజొన్న సాగు పేరుతో కావేరి మొక్కజొన్న డీలరు, సబ్ డీలర్ ఇద్దరు కలిసి అమాయక ఐదు మంది రైతులను ఆసరుగా చేసుకుని తమ కావేరి మొక్కజొన్న సీడును తీసుకుని పంట వేస్తే ఎకరాకు 30 క్వింటాలు దిగుబడి వస్తుందనీ పైగా ఆ పంటను మేమే కింటానికి 3600 ప్రకారంగా కొనుగోలు చేస్తామని చెప్పి అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని,ఆ రైతులు నమ్మి కావేరి మొక్కజొన్న సీడ్ తీసుకుని తమ దగ్గర ఉన్న పొలం కాదని మరింత పొలాన్ని కౌలుకు తీసుకుని రైతులు ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడితో పంట వేయడం జరిగిందని,కానీ ఆ పంట ఇప్పటి వరకు కేవలం మోకాలు ఎత్తు కూడా పెరగకపోవడం వల్ల మోసపోయామని గ్రహించి, ఆ డీలర్లు కావేరి నకలి మొక్కజొన్న సీడ్ ఇచ్చి మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డీలర్ల చేతిలో మోసపోయామని ఆ రైతులు చేసేదేం లేక అప్పుల పాలై తమకు ఆత్మహత్యల తప్ప మరో మార్గం లేదని కాబట్టి, మాదిరిగా మోసపోకుండా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు అమాయక రైతులను మోసం చేస్తున్న వివిధ కంపెనీల విత్తన మరియు సీడ్ డీలర్ల పై ఉక్కు పాదం మోపాలని వారు తెలిపారు. కాబట్టి నకిలీ సీడ్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గోనెగండ్ల సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాములు, రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు మాలిక్, నష్టపోయిన రైతులు రంగస్వామి,ఉరుకుంద, రమేష్, నరసింహులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ ప్రాంత అభివృద్ధికై ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలి

- జేఏసీ సంఘాలు డిమాండ్



ఎమ్మిగనూరు,శివసూర్య, డిసెంబర్ 13: ఆదోని జిల్లా సాధనకై ఎమ్మిగనూరులో విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాల్గవ రోజు రిలే నిరాహార దీక్షల ను వివిధ సంఘాలు నాయకులు సిపిఐ కార్యదర్శి రంగన్న సిపిఎం కార్యదర్శి సత్యన్నా డిటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్, రఘు దీక్షలో కూర్చున్న విద్యార్థి నాయకులు మరియు జేఏసీ నాయకులు గణేష్,బతుకన్న ,శేఖర్, ఉదయ్ కాజా కృష? అఫ్రిది రఘు సందీప్, అశోక్,నల్లారెడ్డి లకు పూలమాల,కండువా దీక్షలను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి మద్దతుగా ( ఐ ఎం ఏ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ , ఎమ్మిగనూరు డీటీఫ్ ఉపాధ్యాయ సంఘం ఎమ్మిగనూరు మద్ధతూ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శిల్ప మేడం, కార్యదర్శి డాక్టర్ కార్తీక్, రాయలసీమ దశాబ్దకాల ఉద్యమ నాయకుడు నగన్నా మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోని కర్నూల్ లోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లాగా ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని , పశ్చిమ ప్రాంతమైన పత్తికొండ ఆలూరు ఆదోని మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గాల లొ విద్యార్థులు మేధావులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు అనేక ఉద్యమాలు చేస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేస్తుందని వారు అన్నారు , మరియు ఆదోని జిల్లాగా ప్రకటిస్తే ఐదు నియోజకవర్గలకు విద్య , వైద్యం సాగు త్రాగునీరు పరిశ్రమలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేసి పశ్చిమ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించాలని ఆర్డీఎస్ కుడి కాలువ, నుండి 40 వేల ఎకరాల నీరు అందుబాటులోకి వస్తుంది అని గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులు సాగునీరు తాగునీరు అందుబాటులోకి రావాలన్నా పరిశ్రమల ఏర్పాటు యువతకు ఉపాధి పరిపాలన వికేంద్రీకరణ కై అక్షరాస్యత కలగాలని ప్రజలకు విద్యా వైద్యం పరిపూర?ంగా అందుబాటులోకి రావాలంటే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలనివారు అన్నారు లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నామని అని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మాల కొండయ్య, డాక్టర్ రేఖ, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ మనోజ్, డాక్టర్ హేమంత్, డాక్టర్ ఫయాజుద్దీన్, డాక్టర్ శ్రీనివాస్ డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు గోరంట్ల చంద్రశేఖరు వెంకట రాముడు ఈశ్వర్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి నాగన్న చిన్న వీరేష్ రవీంద్ర,సిపిఐ రంగన్న,సిపిఐ, ఎం ల్ సత్తన్న, బాబు రాజ్,బుడగ జంగాల దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ఎంపిక పరీక్షలు

- ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి



ఎమ్మిగనూరు, శివసూర్య, డిసెంబర్ 13: ఉమ్మడి కర్నూల్ జిల్లాలో కర్నూల్ జిల్లా మరియు నంద్యాల జిల్లా లో నేడు జవహర్ నవోదయ 6 వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 24 కేంద్రాలలో ప్రశాంతంగా జరిగినదని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. అనంతరం నవోదయ ప్రిన్సిపల్ ఈ. పద్మావతి మాట్లాడుతూ, మొత్తం 6469మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా 4548 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు సహకరించిన ఉమ్మడి జిల్లా ఉన్నత అధికారులకు మరియు పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కు మార్ వారి తమ్ముడు చాగదోన నూతన సర్పంచ్ గా ఎన్నికైన వీరేష్

**స్వామి గారికి, పరమేశ్వరయ్య లకు శుభాభివందనాలు తెలియజేసిన జోగులాంబ గద్వాల జిల్లా దుప దీప నైవేద్య ప్రెసిడెంట్ చక్రవర్తి చార్యులు**



గట్టు,శివసూర్య, డిసెంబర్ 13: జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చాగదోన నూతన సర్పంచ్ గా ఎన్నికైన జె వీరేశ్ స్వామి,మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ గారికి, వారి సహోదరులు మండల ఇన్చార్జి పరమేష్ లకు మిఠాయి తినిపించి విజయోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబం ఎల్లవేళలా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని రాబోయే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ వీరేష్ పరమేశ్వరయ్య ముగ్గురు అన్నదమ్ముల వీరాభిమాని రాజేష్ కు ఆచార్య చక్రవర్తి చార్యులు ధన్యవాదాలు మంగళ శాసనాలు తెలియజేయడం జరిగింది

శివసూర్య
తెలుగు దిన పత్రిక
RNI APTEL : 2023/88704
ఆదివారం- 14-డిసెంబర్,- 2025

# ఈనెల 15వ తేదీన భారీ బైక్ ర్యాలీ పెద్ద ఎత్తున కదలి రండి

## మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ పిలుపు



బుక్కరాయసముద్రం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 15వ తేదీ (సోమవారం) భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ తెలిపారు. వైసీపీ పార్టీ కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాశైలజానాథ్ మాట్లాడుతూ...ఈ ర్యాలీకి సింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 15వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటలకు అనంతపురం జిల్లా వైఎస్ఆర్సీపీ కార్యాలయం వద్ద అందరూ చేరాలని సూచించారు. చంద్రబాబు నాయుడు ప్రజా ఆస్తులను అమ్మే విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రం నుంచి 4,55,000కు పైగా సంతకాలను రాష్ట్ర వైఎస్ఆర్సీపీ కార్యాలయానికి తరలిస్తున్నట్లు వెల్లడించారు.అందులో శింగణమల నియోజకవర్గం నుంచి 1,04,034 (లక్ష నాలుగు వేల ముప్పై నాలుగు) సంతకాలు ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు నాయుడు దుర్మార్గపు ఆలోచనలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రోజురోజుకీ ప్రజాధరణ పెరుగుతోందని వ్యాఖ్యానించారు.కోటి సంతకాలతో అయినా చంద్రబాబు బుద్ధి మారాలని డిమాండ్ చేశారు.ఈ నెల 18వ తేదీన కోటి సంతకాల వినతిపత్రాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర గవర్నర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. గవర్నర్ చొరవ తీసుకొని ప్రజా ఆస్తులను కాపాడాలని మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకుడు పూల నారాయణ స్వామి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరకూటి కాటమయ్యా, వైసీపీ మండల ఎస్సీ మండల అధ్యక్షుడు మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలను అమ్ముకోవాలని చూస్తే ఊరుకోం.

### మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ కూటం ప్రభుత్వం పై ధ్వజం



బుక్కరాయసముద్రం ప్రజా ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని చంద్రబాబు చూస్తే వైఎస్సార్సీపీ చూస్తూ ఊరుకోదని సింగమల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజి మంత్రి డా. సాకే శైలజానాథ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మండల కేంద్రంలో నియోజకవర్గం వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శైలజనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజ్ లను రాష్ట్రానికి తీసుకొచ్చారు అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం తో పాటు పేద విద్యార్థులను ఉన్నత చదువులను చదివించేందుకు గొప్ప ఆశయంతో మెడికల్ కళాశాలలో తీసుకొచ్చారు. కుటుంబ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత మెడికల్ కళాశాలలో అభివృద్ధి చేయాల్సింది పోయి... చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలలో కమిషన్ల కోసం కకృతి పడి వాటిని ప్రైవేటీకరణ చేయడానికి కుట్రలు పన్నుతున్నారు అన్నారు. ప్రజా ప్రజా ఆస్తులను అమ్మకానికి తాకట్టు పెడితే ఎవరు సహించేది లేదన్నారు. మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ ఆపాలని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన భాగంగా కోటి సంతకాల కార్యక్రమం చేపట్టామన్నారు. కోటి సంతకాల పత్రాలను ఈనెల 18 తేదీన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గవర్నర్ కు అందజేస్తున్నట్లు తెలిపారు. వాటికి సంఘీభావంగా ఈనెల 15వ తేదీన అనంతపురంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా నగరంలోని రెండు రోడ్డు లో ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ ఫ్లైఓవర్, టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, పాత ఊరు, మీదుగా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మహానేత డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వరకు కొనసాగుతుంది అన్నారు. ఈ ర్యాలీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, బి కే ఎ స్ సర్పంచ్ సర్పంచ్ పార్వతి, పూల నారాయణస్వామి,ఉట్టి కాటమయ్య,నిమ్మల భాస్కర్,వరికూటి కాటమయ్య, బండారు మారుతీ,సూర్య చంద్ర రెడ్డి, పవన్ సాయి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారం అహంకారం పై సామాన్యుడి గెలుపు

### పొలికెపాడు గ్రామంలో బంగారయ్య గెలుపు ప్రజల గెలుపు


### అఖిలపక్ష ఐక్యవేదిక



వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 13:' గోపాల్పేట మండలం పోల్కేపాడు గ్రామంలో అధికార అహం పై ఓ సామాన్యుడి తిరుగుబాటు అధికారంతో విర్రవీగుతున్న వ్యక్తికి గుణపాఠం చెప్పిన పోలికపాడు గ్రామ ప్రజలు. బంగారయ్య లాంటి మంచి వ్యక్తులను రెండవదశ, మూడవదశ పంచాయతీ ఎన్నికలలో గెలిపించాలని, ఎవరికి భయపడకుండా నిజాయితీగల వ్యక్తులని గెలిపించాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం పోలికేపాడు గ్రామంలో సర్పంచ్ గా గెలుపొందిన బంగారయ్యను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. అలాగే వార్డు సభ్యులు మన్నెం యాదవ్, ఎం.డి మంజూర్, సింగారపు శివమ్మ, వడ్డేమాన్ స్వామి లను కూడా ఘనంగా సత్కరించిన అఖిలపక్ష ఐక్యవేదిక.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్, బీ.ఎస్పీ నియోజకవర్గ నాయకులు మైబుస్, వెంకటేశ్వర్లు, రామస్వామి, తిరుమల శంకర్, ఎం. డి నిరంజన్, ఎన్ బలరాం, పేట రాములు, వెంకటస్వామి, ఎక్స్ ఎంపి.టి.సి జి శేఖర్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు ప్రతి పాఠశాల లో ప్రకటించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక తప్పక పాటించాలి

### గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా.



గుంటూరు జిల్లా బ్యూరో, వేణుగోపాల్,: పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం తనిఖీ లో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి నగరం లోని ఉన్నత పాఠశాల కు వెళ్లి విద్యార్థులను సిలబస్ మరియు 1 మార్కులను అడిగి తెలుసుకున్నారు. షైనింగ్ స్టార్స్ మరియు రైజింగ్ స్టార్స్ తో మాట్లాడారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గుడ్లు, చిక్కి అందుతుందా అని విద్యార్థులను అడిగారు. ఈ కార్యక్రమం లో గుంటూరు మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఖుద్దుస్ గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు షావలి పాల్గొన్నారు.

## మౌంట్ ఫుట్ పాఠశాల నందు సెమీ క్రిస్మస్ వేడుకలు



:మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు సెమీ క్రిస్మస్ వేడుకలు పాఠశాల నందు ఈరోజు సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు క్రీస్తు జననం గురించి నాటిక రూపంలో ఎంతో అర్థవంతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పేటేరు విచారణ గురువులు రెవ. ఫాదర్ క్రాంతి పాల్గొని ఏసుప్రభు యొక్క జననాన్ని మరియు క్రీస్తు సందేశాన్ని విద్యార్థులకు ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు క్రీస్తు జయంతి గురించి ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా జయప్రదం చేశారు...




# తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన కాంగ్రెస్

- మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు
- ఇదే విధంగా రెండు మూడు విడతల్లో ఆశీర్వదించాలి
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 13: ' వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల ఎన్నికల నిర్వహణకు రెండు సంవత్సరాల సమయం తీసుకుంది.హామీలు అమలు చేస్తే ఎప్పుడో ఎన్నికలు పెట్టేవారు. ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడంలో కాంగ్రెస్ ముందు వుంటుంది.హామీలు అమలు చేయడం సాధ్యం కాదన్న విషయం వాళ్లకు తెలుసు.కానీ ఎన్నికల్లో లబ్ధి కోసం సీఎం, డిప్యూటీ సీఎం పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు.ఇవాళ హామీల అమలు సమయం వచ్చేసరికి ఎవరూ మాట్లాడట్లేదు.700 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అరవై మంది గురుకులాల్లో చదివే విద్యార్థులు మృతి చెందారు.చేనేత కార్మికులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ.ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగుల కంటే ఎక్కువ జీతం కేసీఆర్ ఇచ్చారు.రెండేళ్ల నుండి రిటైర్మెంట్ బెనిఫిట్ లు ప్రభుత్వం అందజేయట్లేదు.ప్రభుత్వానికి లేఖ రాసి ఆత్మహత్య చేసుకుంటున్నారు.రాష్ట్ర రైతాంగం రోడ్డెక్కింది.బోనస్, కరెంట్, నీళ్లు,వడ్ల కొనుగోలు, రైతు బంధు, యూరియా కోసం రైతులను ఇబ్బంది పెట్టింది.యాసంగి స్టార్ట్ అయింది. రైతు బంధు ఇస్తారో ఇవ్వరో చెప్పడం లేదు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒకటే సీజన్ లో రైతు బంధు వేసింది. సీఎం పర్యటనలు చేసి గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రచారం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినపుడు అధికార పార్టీ అభ్యర్థులు గెలవడం సహజంగా జరుగుతుంది.ప్రజల మన్ననలు పొందితే అధికార పార్టీకి అనుకూలంగా తీర్పు వస్తుంది.ఎంత అధికార దుర్వినియోగం చేసిన బీఆర్ఎస్ వైపు ప్రజలు మొగ్గు చూపారు.సోలీపూర్ తీర్పు ఇందుకు ఉదాహరణగా ఉంటుంది.కొంతమంది అధికారులు ఉద్దేశ్య పూర్వకంగా తప్పు చేశారు.ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు చాలా చోట్ల ఏకగ్రీవం అయ్యారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ప్రతి నియోజకవర్గంలో సర్పంచ్ స్థానాలు ఐదు నుండి పది శాతానికి మించి ప్రతిపక్షానికి రాలేదు.మీ పరిపాలన మీద నమ్మకం ఉంటే కాంగ్రెస్ తక్షణం ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలి.తెలంగాణ రాష్ట్రం విధ్వంసం అయిపోయిందని సీఎం,మంత్రులు మాట్లాడుతున్నారు.60 వేల కోట్ల అప్పుతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన మొదలైంది.కేసీఆర్ దిగిపోయేనాటికి మూడు లక్షల ఇరవై ఐదు వేల కోట్లు అని పార్లమెంటు లో కేంద్రం ప్రకటించింది.రాష్ట్రం సాధించిన ప్రగతి పై కేంద్రం నివేదిక ఇస్తుంది .తెలంగాణ కు కేంద్రం ఇచ్చిన అవార్డ్ లే కేసీఆర్ పాలనకు నిదర్శనం.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్ లో చాలా మంది తెలంగాణ అభివృద్ధిని కొనియాడారు.కాంగ్రెస్ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది.మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు.ఇదే విధంగా రెండు మూడు విడతల్లో ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నాను.పార్టీ కోసం కష్ట పడుతున్న నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,జిల్లా రైతు సమితి మాజీఅధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ ఎం.పి.పి.కృష్ణా? నాయక్,చంద్రశేఖర్ నాయక్,వేణుగోపాల్,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్,బొబ్బిలి.ప్రేమ్ కుమార్,సయ్యద్. జమీల్,నందిమల్ల. సుబ్బు,మంద.రాము,సూర్యవంశం.మునికుమార్, నీలస్వామి,పెద్ద ముక్కల. రవి,జె.శ్రీనివాసులు,అలీమ్,నవాజ్,విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల ఉచ్చులో యువతి.. తల్లి ఆత్మహత్య యత్నం







గుంటూరు డిసెంబర్ 13 :మైనర్ బాలికను మాదక ద్రవ్యాల ఉచ్చులోకి లాగిన వారిపై కఠిన చర్యలు తప్పవు.ఈగల్ ఐజీ ఏ.కే. రవికృష్ణ మైనర్ బాలికకు, ఆమె కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా సమగ్ర దర్యాప్తు చేపట్టి, నిందితులకు సత్వర శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటాం.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే..లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నబజార్ ప్రాంత నివాసితులైన ఒక దంపతుల కుమార్తె (17 సంవత్సరాలు), ఇంటర్మీడియట్ చదువుచుండగా, ఆమెకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన ఇద్దరు యువకులు ప్రేమ పేరుతో ఆమెను నమ్మించి, మాదక ద్రవ్యాల మత్తుకు అలవాటు చేసి, వాటికి బానిసగా మార్చినట్లు ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనతో తీవ్ర మానసిక ఆవేదనకు గురైన బాలిక తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఈగల్ ఐజీ ఏ.కే. రవికృష్ణ? గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి డ్యూటీలో ఉన్న వైద్యుల నుంచి బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె ఆత్మహత్యాయత్నానికి గల కారణాలపై వివరాలు తెలుసుకుని బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.అలాగే, డ్రగ్స్‌కు బానిసైన మైనర్ బాలికకు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించి, డీ-అడిక్షన్ కేంద్రం ద్వారా చికిత్స అందించి ఆమె సాధారణ స్థితికి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈగల్ ఐజీ ఏ.కే. రవికృష్ణ, ఐపీఎస్ మాట్లాడుతూ..సోషల్ మీడియా ద్వారా మైనర్ విద్యార్థినిని మాదక ద్రవ్యాల ఉచ్చులోకి లాగిన ఘటన అత్యంత తీవ్రమైనదని, ఈ కేసులో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.తన మాట వినడం లేదని బాలికను ఆమె తల్లి వారించే సరికి బాలిక ఆమెపై తిరగబడిందని అదే విధంగా ఆమె కొంతకాలంగా డ్రగ్స్ తీసుకుంటుందని తెలుసుకుని ఆ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం తెలిపారు.బాలికకు డ్రగ్స్ ఎక్కడ నుండి వస్తున్నాయి.?, ఎవరు ఇస్తున్నారు? అనే కోణంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి విచారించడం జరుగుతుంది.గడిచిన మూడు నెలల్లో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాలు సేవిస్తున్న సుమారు 150 మందిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ కేసుల్లో మాదక ద్రవ్యాలు ఎక్కడ నుండి వస్తున్నాయి., ఎవరు తెస్తున్నారు., ఎవరు విక్రయిస్తున్నారు? అనే కోణంలో దర్యాప్తులు జరుపుతూ బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరుగుతుంది.కొన్ని కాలేజీల్లోని విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని మాకు సమాచారం ఉంది. యుద్ధ ప్రాతిపదికన మాదక ద్రవ్యాలను కట్టడి చేయడానికి కృషి చేస్తున్నాం. “సంకల్పం” అనే కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాల వినియోగంపై అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం.ఇటీవల “డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో” అనే సైకిల్ ర్యాలీ కూడా నిర్వహించి, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించాం.ప్రస్తుత ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి సమగ్రంగా దర్యాప్తు చేసి, బాలికను డ్రగ్స్‌కు అలవాటు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు యువకులను త్వరితగతిన గుర్తించి అదుపులోకి తీసుకుంటామని, వారికి కఠిన శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఐజీ జిల్లా ఎస్పీ తో పాటు ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్ లాలాపేట సీఐ శివ ప్రసాద్ పాల్గొన్నారు.



## రోడ్ సైడ్ మరియు కెనాల్ ప్లాంటేషన్ ద్వారా నగరం మండల పరిషత్ పరిధిలోని నగరం

గ్రామ పంచాయితీ నుండి సజావారిపాలెం గ్రామపంచాయతీ వరకు రోడ్డుకు ఇరుపక్కల 8 లు మేర 4000 మొక్కలు మరియు నగరం కాల్వకట్ట నుండి అద్దంకివారిపాలెం వరకు 1000 మొక్కలు మొత్తం 5000 మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి సోదరులు శ్రీ అనగాని శివప్రసాద్ గారు, నగరం ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు గారు మరియు టీడీపీ పార్టీ నాయకులు...

## రేపల్లె నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తయారు



**రేపల్లె డిసెంబర్ 13:రోడ్ సైడ్ మరియు కెనాల్ ప్లాంటేషన్ ద్వారా నగరం మండల పరిషత్ పరిధిలోని నగరం గ్రామ పంచాయితీ నుండి సజావారిపాలెం గ్రామపంచాయతీ వరకు రోడ్డుకు ఇరుపక్కల 8 లు మేర 4000 మొక్కలు మరియు నగరం కాల్వకట్ట నుండి అద్దంకివారిపాలెం వరకు 1000 మొక్కలు మొత్తం 5000 మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి సోదరులు శ్రీ అనగాని శివప్రసాద్ , నగరం ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు మరియు టీడీపీ పార్టీ నాయకులు...**

## ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించి పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్సులతో తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది - జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 13వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న రెండో విడత 5 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణములో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండ, భయభ్రాంతులకు గురి కాకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు.శనివారం వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు, మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయల ఆవరణంలో, అమరచింత ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్ లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. వనపర్తి మండలంలోని 25 గ్రామ పంచాయతీల సర్పంచి స్థానాలు, 195 వార్డు మెంబర్లు, కొత్తకోట మండల పరిధిలో 24 సర్పంచి స్థానాలకు, 194 వార్డు మెంబర్లు, ఆత్మకూరు మండలంలో 11 సర్పంచి, 82 వార్డు మెంబర్లు, అమరచింత మండల పరిధిలో 12 సర్పంచి, 94 వార్డు మెంబర్లు , మదనాపూర్ మండల పరిధిలో 17 సర్పంచి, 137 వార్డు మెంబర్ల స్థానాలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించేందుకు గాను మొత్తంగా 1020 పిఓలు, 1273 ఒపీఓ లు పోలింగ్ సిబ్బంది మెటీరియల్ తీసుకొని తరలి వెళ్ళారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతులను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రం ముందు ఫారం - 9 లో అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తు పోస్టర్ అతికించాలని సూచించారు.పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను తీసుకొని కేటాయించిన గ్రామ పంచాయతీకి రూట్ వారిగా బస్సులో తరలి వెళ్ళారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ఐదు రోజుల వర్క్‌షాప్ విజయవంతం.




కొయ్యూరు మండలం,మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పీఎం ఉషా పథకంలో భాగంగా విద్యార్థినుల కోసం నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (క ృత్రిమ మేధస్సు)పై ఐదు రోజుల వర్క్‌షాప్ నిన్నటితో విజయవంతంగా ముగిసింది. ఈ వర్క్‌షాప్‌ను పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి.చిట్టిబ్బాయి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.కె.సుధ మాట్లాడుతూ విద్యార్థినులు ఈ వర్క్‌షాప్‌ను సమర్థవంతంగా వినియోగించుకుని క ృత్రిమ మేధస్సుకు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సొంతం చేసుకున్నారని తెలిపారు.భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను పెంచుకునేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.వర్క్‌షాప్‌లో కోఆర్డినేటర్ డా.డి.రాజుబాబు,కామర్స్ లెక్చరర్ బోండ్ల శేఖర్, ట్రైనర్ కె.తేజేశ్వర్ పాల్గొని వివిధ అంశాలపై శిక్షణ అందించారు.ఈ శిక్షణలో క ృత్రిమ మేధస్సు పరిచయం,ఏఐ వినియోగాలు మరియు ప్రమాదాలు, జనరేటివ్ ఏఐ,ప్రాంప్ట్ ఇంజినీరింగ్,ఏఐ ద్వారా చిత్రాలు,వీడియోలు,పీపీటీలు, వెబ్‌సైట్‌లు రూపొందించడం,మెషిన్ లెర్నింగ్,డీప్ లెర్నింగ్,నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (సహజ భాషా ప్రాసెసింగ్) వంటి అంశాలపై విపులంగా బోధించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఐదు రోజుల పాటు సాగిన ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థినుల్లో సాంకేతిక నైపుణ్యాలు గణనీయంగా పెరిగాయని నిర్వాహకులు తెలిపారు.

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి: గిడ్డి ఈశ్వరికి గ్రామస్తుల వినతి.



కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ పరిధిలో ముకుడుపల్లి నుంచి కిండంగి వరకు నిర్మిస్తున్న రహదారి కోసం భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని కోరారు.పాడేరులో ఆమె క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన టిడిపి ప్రజా వేదికలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు.రహదారి నిర్మాణం కోసం కాఫీ తోటల సాగు భూములు తీసుకున్నప్పటికీ కనీస పరిహారం ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవనాధారమైన భూములు కోల్పోయి ఇబ్బందులు పడుతున్నామని,భూమికి బదులుగా భూమి లేదా తగిన పరిహారం ఇప్పించాలని కోరారు.ఈ ప్రజా వేదికలో గ్రామీణ రహదారులు,సాగునీరు, చెక్‌డ్యామ్‌లు,విద్యా భవనాల నిర్మాణం,మంచినీటి సమస్యలు,పెన్షన్లు,వైద్య సంబంధిత అంశాలపై వినతులు అందజేశారు.కొన్ని సమస్యలను గిడ్డి ఈశ్వరి అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించగా,మిగతావాటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు.


## డౌనూరు , గుమ్మడివానిపాలెంలో ఘనంగా 'నయీ చేతన 4.0' లింగ సమానత్వ ర్యాలీ మరియు అవగాహన సదస్సు.




కొయ్యూరు (ఏ.ఎస్.ఆర్ జిల్లా):అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం, డౌనూరు పంచాయతీ పరిధిలోని గుమ్మడివానిపాలెం గ్రామంలో "నయీ చేతన 4.0" ( 4.0) జెండర్ క్యాంపెయిన్ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. దేశవ్యాప్తంగా నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా, మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడం మరియు లింగ సమానత్వంపై గ్రామస్థులకు మరియు పొదుపు సంఘం మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఏపీఎం ) సాధన గారు మరియు హెచ్.డి సి.సి రాజన్నదొర గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏపీఎం సాధన గారు మాట్లాడుతూ, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకునే మార్గాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ లింగ వివక్షను విడనాడి, సమానత్వంతో జీవించాలని సూచించారు. అనంతరం గ్రామంలో పొదుపు సంఘం మహిళలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారందరి చేత "లింగ సమానత్వ ప్రతిజ్ఞ" చేయించారు. మహిళలపై హింసను సహించబోమని, తమ ఇళ్లలో మరియు సమాజంలో స్త్రీ పురుషుల మధ్య సమానత్వాన్ని పాటిస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సాధన గారు, హెచ్.డి సి.సి రాజన్నదొర గారు, గ్రామ సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది మరియు అధిక సంఖ్యలో స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అయ్యప్ప నామ స్మరణతో మార్మోగిన బత్తలపల్లి

శనివారం రోజున ప్రత్యేక అలంకరణ చేసిన ప్రత్యేక వాహనం మీద అయ్యప్ప స్వామిని కొలువ తీర్చి భక్తి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన గురుస్వామి శెట్టిప్పస్వామి. అలాగే చిన్నపిల్లలు అయ్యప్ప స్వామి గుడి నుంచి జ్యోతులతో అయ్యప్ప స్వామి నామ సంకీర్తనలతో నాలుగు రోడ్ల కూడలి మీదుగా తిరిగి అయ్యప్ప స్వామి గుడి వరకు అంగరంగ







వైభవంగా జరిగాయి. అలాగే ప్రత్యేకంగా బెంగళూరు నుంచి వచ్చిన మేళా తాళాలు,మంగళ వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.ప్రత్యేకంగా పూలతో అలంకరణ చేసి విశేష పూజలు అందుకుంటున్న అయ్యప్ప



స్వామీ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.గ్రామస్తులు, భక్తాదులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. .ఈ కార్యక్రమంలో గురుస్వామి శెట్టప్పా స్వామి, ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ జక్కంపూటి సత్యనారాయణ,నాగభూషణ, జక్కంపూటి పురుషోత్తం చౌదరి, వెంకటేశ్వర చౌదరి, ,బోయపాటి అప్ప స్వామి, రామమోహన్ నాయుడు, , మదనాపు ఆదినారాయణ, రాజశేఖర్,అక్కిమ్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా 2వ రోజు హేలాపురి బాలోత్సవం..

- బాల బాలికల్లో జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించాలి.









ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి.ఏలూరు విద్యార్థుల్లో కులాలు, మతాలు ప్రాంతాలకు అతీతంగా జాతీయ సమైక్యతా భావాన్ని బాలోత్సవాలు పెంపొందిస్తాయని ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ పిడియఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి అన్నారు. శనివారం స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ విద్యా సంస్థల ఆవరణలో డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ప్రాంగణంలో హేలాపురి బాలోత్సవం ఆవరణలో 2వ రోజు అత్యంత ఉత్సాహపూరితమైన వాతావరణంలో ఉత్సాహంగా... ఉల్లాసంగా కొనసాగింది. 2వ రోజు ప్రారంభ సభకు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులను యంత్రాలుగా మర మనుసులుగా మార్చే విద్యా విధానం కొనసాగుతుందని చెప్పారు. విద్యార్థుల్లో సాంస్కృతిక జీవనం, సోదర భావం,సమానత్వం వంటి అంశాలను నేటి విద్యా వ్యవస్థ విస్మరించిందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల్లో ఉన్న స ృజనాత్మకతను కళా నైపుణ్యాలను, శాస్త్ర సాంకేతిక ఆలోచన విధానాన్ని పెంపొందించే విద్యా వ్యవస్థ ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. బాలోత్సవం ప్రత్యామ్నాయ వేదికను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హేలాపురి బాలోత్సవం కార్యనిర్వహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ కొత్తగూడెంలో ప్రారంభమైన బాలోత్సవం రాష్ట్రవ్యాప్తంగా 45 కేంద్రాలలో దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. విద్యార్థులను పరిపూర? పౌరులుగా తీర్చిదిద్దడంలో బాలోత్సవం క ృషి ఎనలేనిదన్నారు. గత ఆరేళ్లుగా హేలాపురి బాలోత్సవాన్ని వేలాదిమంది విద్యార్థులతో నిర్వహించడం ద్వారా ఇతర ప్రాంతాలకు హేలాపురి బాలోత్సవం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు సెట్ వెల్ సీఈఓ కె.ఎస్ ప్రభాకర్, బాలోత్సవం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు,అకడమిక్ అంశాల సమన్వయకర్త ఎస్.కె.ముస్తఫా అలీ, మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కోనేరు సురేష్ బాబు, ఎన్జీవో అసోసియేషన్ పూర్వ జిల్లా అధ్యక్షులు లాం విద్యాసాగర్, ఎయిర్ ఇండస్ట్రీస్ చైర్మన్ కె. కె.కుమార్ గుప్త,జి.ఎస్. ప్రసాద్,డాక్టర్ బి.సుబ్బారావు,కె.అబ్రహం,సూర్య గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ చామర్తి క ృషా?రావు,అప్పుస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కడియాల విజయలక్ష్మి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రవికుమార్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు అన్నే వెంకటేశ్వరరావు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎ. రవి తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల నైపుణ్యాన్ని చాటిన బాలోత్సవం... రెండవ రోజు బాలోత్సవంలో మట్టితో బొమ్మలు తయారుచేయడం,పేపర్ క్రాఫ్ట్, కథలు చెప్పడం, మైక్రో ఆర్ట్, క్విజ్,జానపద న ృత్యాలు,ఏకపత్రాభినయనాలు,లఘు నాటికలు,చిత్ర సమీక్ష,బెస్ట్ ఫ్రం వేస్ట్,మ్యాజిక్ షో, మెమరీ టెస్ట్, పద్యం భావం వంటి అంశాలలో విద్యార్థులు ఉత్సాహపూరితంగా పాల్గొని ప్రదర్శనలు ఇచ్చారు. మూడవరోజు కూడా బాలోత్సవం కొనసాగనుంది.న్యాయ నిర్ణయేతలు విద్యార్థుల శక్తి సామర్థ్యాలను గమనించి విజేతలను నిర్ణయంస్తున్నారు.

## కొత్త పట్టిసీమలో పాస్టర్ రెవ,, పాల్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

### 150 మంది సంఘ సభ్యులకు దుప్పట్లు, చీరలు పంపిణీ



పోలవరం మండలం కొత్త పట్టిసంలో పెంతుకోస్తు హెల్పింగ్ మినిస్ట్రీ పాస్టర్ రెవరెండ్ పాల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎఫ్రాయిల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రెవరెండ్ విలియమ్స్, ఆయన కుమారుడు ఎల్ఓసి ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మనిషా బాబు, అంతర్జాతీయ సువార్త గాయకులు డాక్టర్ మధు బాబు, పలువురు దైవ సేవకులు, రెవరెండ్లు ముఖ్య అతిథులుగా పాల్గొని దైవ సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రెవరెండ్ విలియమ్స్ మాట్లాడుతూ ప్రేమ,శాంతి, సమానత్వం, పెంపొందించడమే నిజమైన ప్రేమని, అటువంటి యేసు ప్రేమను ప్రతి ఒక్కరూ పొందాలని తెలుపుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పెంతుకోస్తు హెల్పింగ్ మినిస్ట్రీ పాస్టర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మైగాపుల దుర్గ ప్రసాద్, పలువురు కి సాలువాలు కప్పు ఘనంగా సన్మానం. ఈ కార్యక్రమం అనంతరం 150 మంది సంఘ సభ్యులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసినట్లు పెంతుకోస్తు హెల్పింగ్ మినిస్ట్రీ పాస్టర్ రెవరెండ్ పాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మైగాపుల దుర్గ ప్రసాద్, పాస్టర్ డేవిడ్ రాజ్, పలువురు పాస్టర్లు,సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## గిరిజన శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ని కలిసిన

### శాప్ డైరెక్టర్,ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు..



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కోట రామచంద్రాపురం "ఐటిడిఏ" ను సందర్శించడానికి విచ్చేసిన గిరిజన శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎంఎం నాయక్ ను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పులా బొకే అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, గిరిజన గ్రామాల ప్రజల పరిస్థితులను ఆయనకు వివరించారు. గిరిజన గ్రామాల అభివ ృద్ధికి, అక్కడ ప్రజల అభ్యున్నతికి పూర్తి సహకారం అందించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలపై ప్రత్యేక ద ృష్టిని పెట్టి విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని , ఆశ్రమ పాఠశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించి, పాఠశాలల అభివ ృద్ధికి తోడ్పాటునందించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ నాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టు కే రన్ లో స్వర్ణం సాధించిన ప్రత్యూష ను సన్మానించిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



పోలవరం మండలం గూటాల జెడ్పి హైస్కూల్ విద్యార్థిని జిల్లాస్థాయిలో టు కే రన్ లో స్వర?ం సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన ప్రత్యూష ను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఏలూరు జిల్లా కామవరపుకోటలో శుక్రవారం జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో సన్మానించి స్పోర్ట్స్ షూ , పుస్తకాలు బహుమతిగా అందజేసి అభినందించారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని విద్యార్థికి సూచించారు. మంచి శిక్షణ తీసుకోవాలని అందుకు అవసరమైన సహకారం అందిస్తానని శాప్ డైరెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గూటాల హైస్కూల్ హెచ్ఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గము: జడ్జి మీనాక్షి సుందరి.




శనివారం రోజు నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నందు జరిగన లోక్ అదాలత్ లో అనేక కేసులు రాజీ పడటం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి పి మీనాక్షి సుందరి మాట్లాడుతూ కేసులలో ఉన్నవారు ఎటువంటి రాగద్వేషాలకు తావు లేకుండా సాధ్యమైనంత వరకు అవకాశమున్న కేసులన్నీ రాజీ దిశగా లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని, సమయం, డబ్బులు చాలా విలువైనవని, చిన్నపాటి కేసులకు కూడా సంవత్సరాలు పొడవున కోర్టులకు తిరుగుతున్నారన్నారు. రాజీమార్గమే రాజమార్గమని, కక్ష్యదారులు ఆలోచించుకుని, ఇరువైపులా మంచి ఉద్దేశ్యముతో రాజీ పడటానికి లోక్ అదాలత్ అనేది ఒక గొప్ప కార్యక్రమము అని తెలిపారు. ఎలాంటి సందేహాలున్న న్యాయవాదుల సూచనలు, సలహాలు తీసుకోవచ్చని అన్నారు. జీవితం చాలా విలువైనదని, ప్రశాంతంగా జీవించేందుకు మంచితనంతో ముందుకెళ్ళాలని ప్రసంగించారు. ఎ జి పి హరినాథ రెడ్డి మాట్లాడుతూ...భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆదేశాలతో దేశవ్యాప్తంగా అన్నిచోట్ల శనివారం నడుస్తున్న లోక్ అదాలత్ లో ఒకసారి రాజీపడిన తరువాత మరల అప్పీలుకు వెళ్ళడానికి అవకాశం లేదని, అన్నీ విషయాలు తెలుసుకుని, వీలైనంతవరకు రాజీ దిశగా కక్ష్యదారులు ముందుకు వెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా బ్యాంకు రుణాలు తీసుకున్నవారు, రైతులు రాజీ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, కొన్ని లోన్లు విషయంలో రుణగ్రహీతలకు బ్యాంకులు అధికశాతం రాయితీ ఇస్తున్నందున లోక్ అదాలత్ లో రాజీపడవచ్చని తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెంచు క ృష?య్య మాట్లాడుతూ...చిన్న చిన్న వివాదాలుకు కూడా కేసులు పెట్టుకుని, కోర్టులు చుట్టూ తిరుగుతున్నారని, తద్వారా మనశ్శాంతిని కోల్పోవడం జరుగుతుందని, సర్దుకుని ముందుకు వెళితే భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమములో కోర్టు సిబ్బందితోపాటు న్యాయవాదులు పాల్గొన్నారు. రాజీమార్గాలు విషయంలో న్యాయవాదులు కూడా తమ కక్షిదారులకు దిశానిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించడంతో నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నందు శనివారం జరిగిన లోక్ అదాలత్ లో భారీసంఖ్యలో 2164 కేసులు రాజీ పడినట్లు సమాచారం.

## గుత్తిలో ఘనంగా గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు



గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కుమారుడు పామిడి-గుత్తి మండలాల ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు గుత్తి పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పామిడి పట్టణానికి చెందిన యువ నాయకుడు, నాలుగో వార్డు ప్రతినిధి రవి గజమాలతో గుమ్మనూరు ఈశ్వర్‌ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాలుగో వార్డ్ రవి మాట్లాడుతూ గుమ్మనూరు ఈశ్వర్ ప్రజాసేవలో చురుకుగా వ్యవహరిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అలాగే ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# సంపాదకీయం

## 15 వేల మంది సైనికులు, యుద్ధనౌకల మోహరింపు, ట్రంప్ ఆ నాయకుడిని ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు?

ప్రపంచంలోనే అతిపెద్దదైన విమాన వాహక నౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఫోర్డ్

వెనెజ్వెలా అధ్యక్షుడు నికోలస్ మదురోపై అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఒత్తిడి పెంచుతున్నారు.

డిసెంబర్ 10న, వెనెజ్వెలా తీరంలో ఒక భారీ చమురు ట్యాంకర్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంది. ఈ ట్యాంకర్‌లో నిషేధిత చమురు రవాణా చేస్తున్నారని అమెరికా ఆరోపిస్తోంది. దక్షిణ అమెరికా దేశమైన వెనెజ్వెలాకు అత్యంత సమీపంలో అమెరికా యుద్ధనౌకలను మోహరించింది. అక్కడి పడవల్లో మాదకద్రవ్యాలను తీసుకెళ్తున్నారని ఆరోపిస్తూ అమెరికా దాడి చేసింది. ఈ దాడితో వాటిలో అనేకమంది చనిపోయారు. ఇదిలా ఉండగా, మదురోను అరెస్టు చేయడానికి ఉపయోగపడే సమాచారం ఇచ్చినవారికి ప్రకటించిన రివార్డును ట్రంపు ప్రభుత్వం రెట్టింపు చేసింది.

ఎవరీ నికోలస్ మదురో

వామపక్ష అధ్యక్షుడు హ్యూగో చావెజ్, యునైటెడ్ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ వెనెజ్వెలా హయాంలో నికోలస్ మదురో ఎదిగారు. గతంలో బస్సు డ్రైవర్‌గా, యూనియన్ నాయకుడిగా పనిచేసిన మదురో, చావెజ్ స్థానంలో 2013 నుంచి అధ్యక్షుడిగా ఉన్నారు. చావెజ్, మదురో గత 26 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నారు. ఆయన పార్టీ జాతీయ అసెంబ్లీ, న్యాయవ్యవస్థలోని ప్రధాన భాగాలు, ఎన్నికల మండలి సహా అనేక కీలక సంస్థలపై నియంత్రణ సాధించింది. 2024లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో మదురోను విజేతగా ప్రకటించారు. అయితే, ప్రతిపక్షాలు మాత్రం తమ అభ్యర్థి ఎడ్మండో గోంజాలెజ్ ఉర్రుతియా ఓట్ల లెక్కింపులో భారీ మెజారిటీతో గెలిచారని చెప్పుకొచ్చాయి. ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరీనాపై ఎన్నికల్లో పోటీచేయకుండా నిషేధం విధించడంతో ఆమె స్థానంలో గొంజాలెజ్ నియమితులయ్యారు. నియంత ృత్వం నుంచి ప్రజాస్వామ్యానికి, న్యాయబద్ధమైన, శాంతియుత పరివర్తన కోసం ఆమె చేసిన పోరాటానికి గాను మచాదోకు 2025 అక్టోబర్‌లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. నెలల తరబడి అజ్ఞాతంలో ఉన్న ఆమె ప్రయాణ ఆంక్షలను ధిక్కరిస్తూ, ఈ అవార్డును స్వీకరించడానికి ఓస్లోకు వెళ్లారు.

వెనెజ్వెలాపై ట్రంప్ ఎందుకు ద ృష్టి పెట్టారు?

లక్షలాది మంది వెనెజ్వెలా వాసులు అమెరికాలోకి ప్రవేశిస్తున్నారని ట్రంప్ చెప్పారు. వెనెజ్వెలా నుంచి అక్రమ వలసదారులు రావడానికి మదురో కారణమని ఆరోపిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం, అణచివేత కారణంగా 2013 నుంచి వెనెజ్వెలా నుంచి పారిపోయిన 80 లక్షల మంది ప్రజల్లో ఈ అక్రమ వలసదారులు కూడా ఉన్నారని చెబుతున్నారు. ట్రంప్ ఎటువంటి ఆధారాలు చూపించనప్పటికీ, జైళ్లు, మానసిక ఆశ్రయాలను ఖాళీ చేయించి మదురో వారిని అమెరికాకు బలవంతంగా పంపుతున్నారని ఆరోపించారు. అమెరికాలో పెరుగుతున్న మాదకద్రవ్యాల సరఫరాను, ముఖ్యంగా ఫెంటానిల్, కొకైన్‌ను అరికట్టడంపై కూడా ట్రంప్ ద ృష్టి సారించారు. ట్రెన్ డి అరగువా, కార్టెల్ డి లాస్ సోలెస్ అనే రెండు వెనెజ్వెలా ముఠాలను 'విదేశీ ఉగ్రవాద సంస్థల' జాబితాలో చేర్చారు. వీటిలో రెండవ గ్రూపునకు మదురో స్వయంగా నాయకత్వం వహిస్తున్నారని ట్రంప్ ఆరోపించారు. ట్రంప్ ప్రకటనను మదురో తీవ్రంగా ఖండించారు. తనను పదవి నుంచి తొలగించడానికి, వెనెజ్వెలాలోని విస్తారమైన చమురు నిల్వలను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా 'మాదకద్రవ్యాలపై యుద్ధాన్ని' ఒక సాకుగా ఉపయోగిస్తోందని మదురో ఆరోపించారు. కార్టెల్ డి లాస్ సోలెస్ అనేది ఒక నాయకుడో లేదా అతని కింద పనిచేసే వ్యక్తులో ఉన్న వ్యవస్థీక ృత ముఠా కాదని విశ్లేషకులు చెబుతున్నారు. ఇది వెనెజ్వెలా ద్వారా కొకైన్‌ను అనుమతించే అవినీతి అధికారులను పేర్కొనడానికి ఉపయోగించే పదం.

అమెరికా ఎందుకు పంపింది?

కరేబియన్ ద్వీపంలో 15,000 మంది సైనికులను, అలాగే విమాన వాహక నౌకలు, గైడెడ్-క్షిపణి విధ్వంసక నౌకలు యుద్ధనౌకలను కూడా అమెరికా మోహరించింది. 1989లో పనామాపై అమెరికా దాడి చేసిన తర్వాత మళ్లీ ఈ ప్రాంతంలో అతిపెద్ద సైనిక మోహరింపుకు చెబుతున్న కారణం, అమెరికాలోకి ఫెంటానిల్, కొకైన్ అక్రమ రవాణాను నిరోధించడమే. అమెరికా మోహరించిన నౌకల్లో ప్రపంచంలోనే అతిపెద్ద విమాన వాహక నౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఫోర్డ్ కూడా ఉంది. వెనెజ్వెలా తీరంలో సముద్రంలో చమురు ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకునే ముందు, అమెరికా హెలికాప్టర్లు ఇక్కడి నుంచే బయలుదేరాయని చెబుతున్నారు. వెనెజ్వెలా, ఇరాన్ నుంచి నిషేధిత చమురును రవాణా చేయడానికి ఈ ట్యాంకర్‌ను ఉపయోగిస్తున్నట్లు అమెరికా చెబుతోంది. అయితే, ఈ చర్యను "అంతర్జాతీయ పైరసీ" గా వెనెజ్వెలా అభివరి?ంచింది.

గత కొన్ని నెలల్లో, అమెరికా భద్రతా దళాలు అంతర్జాతీయ జలాల్లో మాదకద్రవ్యాలను రవాణా చేస్తున్నాయనే ఆరోపణలతో 20కి పైగా నౌకలపై దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో 80 మందికి పైగా మ ృతి చెందారు. నౌకల్లోని వ్యక్తులను 'మాదకద్రవ్యాల ఉగ్రవాదులు' లేదా నార్కో-ఉగ్రవాదులు గా అమెరికా అభివరి?ంచింది, అయితే ఈ దాడులు "చట్టబద్ధమైన సైనిక లక్ష్యాలపై" జరిగినవి కావని న్యాయ నిపుణులు చెబుతున్నారు. సెప్టెంబర్ 2న ఒకటి కాదు రెండు దాడులు జరిగాయి. మొదటి దాడిలో ప్రాణాలతో బయటపడినవారు రెండవ దాడిలో మరణించారు కాబట్టి అది ప్రత్యేకంగా పరిశీలనలో ఉంది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) మాజీ చీఫ్ ప్రాసిక్యూటర్ బీబీసీతో మాట్లాడుతూ, అమెరికా సైనిక చర్య శాంతి సమయంలో పౌరులపై ప్రణాళికాబద్ధమైన, క్రమబద్ధమైన దాడుల వర్గంలోకి వస్తుందని అన్నారు. దీనికి ప్రతిస్పందనగా, "మా తీరాలకు విషాన్ని తీసుకురావడానికి, ప్రజల జీవితాలను నాశనం చేయడానికి" ప్రయత్నిస్తున్న "ముఠాల" నుంచి అమెరికాను రక్షించడానికి సాయుధ పోరాట చట్టాల ప్రకారం చర్యలు తీసుకున్నామని వైట్‌హౌస్ చెబుతోంది.

అమెరికాను వెనెజ్వెలా మాదకద్రవ్యాలతో నింపుతోందా?

ప్రపంచ మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో వెనెజ్వెలా సాపేక్షకంగా చిన్న పాత్ర పోషిస్తోందని, ఇతర దేశాలలో తయారైన మాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా అయ్యే 'ట్రాన్సిట్ కంట్రీ'గా వ్యవహరిస్తోందని మాదకద్రవ్యాల నిరోధక నిపుణులు చెబుతున్నారు. దాని పొరుగు దేశమైన కొలంబియా ప్రపంచంలోనే అతిపెద్ద కొకైన్ ఉత్పత్తిదారు. కానీ దానిలో ఎక్కువ భాగం వెనెజ్వెలా ద్వారా కాకుండా ఇతర మార్గాల ద్వారా అమెరికాకు చేరుతోంది. యూఎస్ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ 2020 నివేదిక ప్రకారం, అమెరికా చేరే కొకైన్‌లో దాదాపు మూడొంతుల భాగం పసిఫిక్ మహాసముద్రం ద్వారా అక్రమంగా రవాణా అవుతుందని అంచనా. అయితే కొద్ది భాగం మాత్రమే కరేబియన్ సముద్రంలో హై-స్పీడ్ బోట్ల ద్వారా వస్తుంది. అయినా, అమెరికా పసిఫిక్‌లో చాలా తక్కువ దాడులను, కరేబియన్‌లో అధికంగా దాడులను నిర్వహించింది. తాము సెప్టెంబరులో లక్ష్యంగా చేసుకున్న నౌకలు 'ఫెంటానిల్, ఇతర మాదకద్రవ్యాలు ఉన్న తెల్లటి పొడితో నిండి ఉన్నాయి' అని ట్రంప్ అమెరికా సైనిక అధికారులకు చెప్పారు. ఫెంటానిల్ అనేది హెరాయిన్ కంటే 50 రెట్లు ఎక్కువ శక్తిమంతమైన సింథటిక్ డ్రగ్. అమెరికాలో ఓపియాయిడ్ అధిక మోతాదు మరణాలకు ప్రధాన కారణంగా మారింది. అయితే, ఫెంటానిల్ ఎక్కువగా మెక్సికోలో ఉత్పత్తి అవుతోంది. దాని దక్షిణ సరిహద్దు గుండా దాదాపు భూమార్గం ద్వారానే అమెరికాలోకి ప్రవేశిస్తుంది. యూఎస్ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ 2025 నేషనల్ డ్రగ్ థ్రెట్ అసెస్‌మెంట్ నివేదికలో ఫెంటానిల్‌కు మూల దేశంగా వెనెజ్వెలాను పేర్కొనలేదు.

వెనెజ్వెలా చమురు ఎగుమతి ఎంత?

**వెనెజ్వెలాకు వస్తున్న విదేశీ ఆదాయానికి చమురు ప్రధాన వనరు. ఈ రంగం నుంచి వచ్చే లాభాలు ప్రభుత్వ బడ్జెట్‌లో సగానికి పైగా ఉన్నాయి. ప్రస్తుతం అది రోజుకు దాదాపు 9,00,000 బ్యారెళ్ల చమురును ఎగుమతి చేస్తోంది. చైనా దాని అతిపెద్ద కొనుగోలుదారు. ప్రపంచంలోనే అతిపెద్ద ముడి చమురు నిల్వలు వెనెజ్వెలాలో ఉన్నాయని అమెరికా అంచనాలు సూచిస్తున్నప్పటికీ, వెనెజ్వెలా వాటిలో చాలా తక్కువగా ఉపయోగిస్తోందని ఒక నివేదిక పేర్కొంది. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈఐఏ) ప్రకారం, సాంకేతిక, బడ్జెట్ సవాళ్ల కారణంగా 2023లో వెనెజ్వెలా ప్రపంచ ముడి చమురులో 0.8% మాత్రమే ఉత్పత్తి చేసింది. చమురు ట్యాంకరు స్వాధీనం తర్వాత ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ, "ఈ చమురును మన వద్దే ఉంటుందని అనుకుంటున్నాను" అని చెప్పారు. తమ దేశంలో ఉపయోగంలో లేని చమురునిల్వలను స్వాధీనం చేసుకునేందుకే మదురో ప్రభుత్వంపై అమెరికా చర్యలు తీసుకుందన్న వెనెజ్వెలా ఆరోపణలను అమెరికా ఖండించింది.**

**వెనెజ్వెలాపై అమెరికా దాడి చేస్తుందా?**

**నవంబర్ 21న మదురోతో ఫోన్‌లో తాను మాట్లాడినట్లు ట్రంప్ ధ్రువీకరించారు. అయితే ఏమి మాట్లాడారో చెప్పలేదు.**

**కానీ రాయిటర్స్ వార్తా సంస్థ నివేదిక ప్రకారం, మదురో తన సన్నిహిత కుటుంబంతో వెనెజ్వెలా విడిచి వెళ్లిపోవడానికి ట్రంప్ ఒక వారం గడువు విధించారు.**

**నివేదిక ప్రకారం, ఈ ప్రతిపాదనను మదురో అంగీకరించలేదు.**

**గడువు ముగిసిన ఒక రోజు తర్వాత, వెనెజ్వెలా చుట్టూ ఉన్న వైమానిక ప్రాంతాన్ని మూసివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. వెనెజ్వెలా మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులపై "గ్రౌండ్ ఆపరేషన్" చేస్తామని ట్రంప్ ఇప్పటికే బెదిరించారు, కానీ అలాంటి ఆపరేషన్ ఎలా జరుగుతుందో వివరించలేదు. వెనెజ్వెలాకు అమెరికా దళాలను పంపే అవకాశాన్ని ట్రంప్ ప్రెస్ సెక్రటరీ తోసిపుచ్చలేదు, "అధ్యక్షుడి పరిశీలనలో అనేక ఆప్షన్లు ఉన్నాయి" అని రిపోర్టర్లతో అన్నారు. చమురు ట్యాంకర్ స్వాధీనం చేసుకున్న తర్వాత, ట్రంప్ ప్రభుత్వం అటువంటి మరిన్ని చర్యలు తీసుకోవడానికి పరిశీలిస్తోందని సన్నిహిత వర్గమొకటి బీబీసీ భాగస్వామి సీబీఎస్ న్యూస్‌కు చెప్పింది.**

# విపత్తుల 'వైపరీత్యం'..

**ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంపై కోలుకోలేని దెబ్బ**

**మూడు దశాబ్దాల్లో రూ. 2.88 కోట్ల కోట్లు నష్టం**

**వందల కోట్ల టన్నుల ఆహారోత్పత్తులు నేలపాలు**

**అత్యధికంగా ప్రభావితమైంది ఆసియాలోనే..**



కరువు, వరదలు, తుపాన్లు, తెగుళ్లు, వాతావరణ మార్పులు వంటి విపత్తులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఒక్క భారత్‌కే కాదు ప్రపంచవ్యాప్తంగా రైతన్నలపాలిట ఇవి శాపంగా మారాయి. గడిచిన 33 ఏళ్లలో అంతర్జాతీయంగా ఈ విపత్తులు రూ.2,88,99,900 కోట్ల మేర వ్యవసాయ నష్టాలను కలిగించాయని అంచనా. అంటే ఏటా రూ.8,75,754 కోట్లు. ఇది ప్రపంచ వ్యవసాయ జీడీపీలో దాదాపు 4 శాతం అన్నమాట. ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) వ్యవసాయం, ఆహార భద్రతపై విపత్తుల ప్రభావం-2025 పేరుతో రూపొందించిన కొత్త నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 1991-2023 మధ్య విపత్తుల కారణంగా జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. ఈ కాలంలో ఊహలకు అందనంతగా 460 కోట్ల టన్నుల తృణధాన్యాలు, 280 కోట్ల టన్నుల పండ్లు, కూరగాయలు, 90 కోట్ల టన్నుల మాంసం, పాల ఉత్పత్తులు తుడిచిపెట్టుకుపోయాయి. ఈ నష్టాలు రోజువారీ తలసరి 320 కిలో కేలరీల తగ్గింపునకు దారితీశాయి. అంటే సగటు శక్తి అవసరాల్లో 13-16 శాతం అన్నమాట. ప్రపంచ నష్టాల్లో ఆసియా అత్యధికంగా 47 శాతం వాటాతో ముందు వరుసలో ఉంది. మొత్తం రూ.1,35,82,953 కోట్ల నష్టం మూటగట్టుకుంది. ఉపాధి, ఆదాయంలో వ్యవసాయం గణనీయమైన వాటాను కలిగి ఉన్న ఆర్థిక వ్యవస్థల్లో ఈ నష్టాలు ఆహార భద్రత, గ్రామీణ స్థిరత్వానికి తీవ్ర పరిణామాలను కలిగిస్తాయి.

### మత్స్య సంపద సైతం..

యూఎస్ఏ 22 శాతం లేదా రూ.63.5 లక్షల కోట్ల నష్టాలతో రెండవ స్థానంలో ఉంది. తరచూ వచ్చే కరువులు, తుపాన్లు, అలాగే తీవ్ర ఉష్ణోగ్రతలు ఇందుకు కారణం. రూ.54 లక్షల కోట్ల నష్టంతో ఆఫ్రికా టాప్-3లో చోటు సంపాదించింది. విపత్తుల కారణంగా వ్యవసాయ జీడీపీలో 7.4 శాతం ఆఫ్రికా కోల్పోతోంది. ఇతర ప్రాంతాలతో పోలిస్తే అతిపెద్ద భారం ఆఫ్రికాకే. ఫిజీ, మాల్దీవులు, జమైకా, క్యూబా వంటి స్మాల్ ఐలాండ్ డెవలపింగ్ స్టేట్స్ (ఎస్ఐడీఎస్) తుపాన్లు, వరదలు, సముద్ర మట్టం పెరుగుదల వంటి విపత్తులకు ప్రపంచంలోనే అత్యంత ప్రభావితమయ్యే దేశాల్లో ఒకటిగా ఉన్నాయి. 1985-2022 మధ్య సముద్ర వేడి గాలులు రూ.58,509 కోట్ల నష్టాలను కలిగించాయి. ఇది ప్రపంచ మత్స్య సంపదలో 15 శాతం ప్రభావితం చేసింది. మత్స్య, ఆక్వాకల్చర్ రంగం 50 కోట్ల మంది ప్రజల జీవనోపాధికి మద్దతు ఇస్తోంది.

### విప్లవాత్మక మార్పులు..

కరువులు, వరదలు మొదలుకుని తెగుళ్లు, వేడి గాలుల వరకు.. ఈ ప్రకృతి విపత్తులు ఆహార ఉత్పత్తి, జీవనోపాధి, పోషకాహారాన్ని దెబ్బతీస్తున్నాయి. విపత్తుల వల్ల తలెత్తే సంక్షోభం నుంచి వ్యవసాయ ఆహార వ్యవస్థలను గట్టెక్కించడానికి మాత్రమే డిజిటల్ ఆవిష్కరణలు పరిమితం కాలేదు. ముందస్తు చర్యలతో డేటా ఆధారిత స్థితిస్థాపకత నిర్మాణానికి మారడంలో సాయపడుతున్నాయి. ప్రమాదాలను పర్యవేక్షించడం, ముందస్తు హెచ్చరికలను అందించడం, రైతులు వేగంగా నిర్ణయం తీసుకోవడంలో డిజిటల్ టెక్నాలజీలు ఇప్పటికే విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయని నివేదిక వివరించింది.

### గేమ్ చేంజర్‌గా..

వ్యవసాయ విపత్తు ప్రమాదాలను తగ్గించే విషయంలో డిజిటల్ వినియోగం గేమ్ చేంజర్‌గా నిలిచిందని ఎఫ్ఏఓ నివేదిక కితాబిచ్చింది. కృత్రిమ మేధస్సు (ఏఐ), రిమోట్ సెన్సింగ్, మొబైల్ కనెక్టివిటీ, డ్రోన్స్, సెన్సార్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాధనాలు ఇప్పుడు రైతులకు కావాల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వేగంగా అందిస్తున్నాయని తెలిపింది. ఇవి ముందస్తు హెచ్చరిక, సలహా సేవలు, బీమా, ముందస్తు చర్యలను మెరుగుపరుస్తున్నాయని వెల్లడించింది. గ్లోబల్ ఇన్ఫర్మేషన్ అండ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్ (జీఐఈడబ్ల్యూఎస్) వంటి ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు పెట్టుబడి పెట్టిన ప్రతి డాలర్‌కు ఏడు డాలర్ల వరకు రాబడిని ఇవ్వగలవని నివేదిక తెలిపింది.

# డైనోసార్ల నాటి చేప!

**నేడు ఉనికే ప్రమాదంలో**

**కాపాడేందుకు విశ్వప్రయత్నాలు**

**కాలంతో పోటీపడుతున్న సైంటిస్టులు**




అవడానికి అది చేప మాత్రమే. కానీ దాని ఘనత అంతా ఇంతా కాదు. ఎందుకంటే పూర్వ చారిత్రక యుగం నుంచీ ఉనికిని కాపాడుకుంటూ వస్తున్న అత్యంత మొండి ఘటంగా తిరుగులేని రికార్డు దాని సొంతం. మరోలా చెప్పాలంటే అది డైనోసార్లతో రాసుకుపూసుకు తిరిగిన బాపతు. అంటే కనీసం కోటిన్నర ఏళ్ల నాటిదన్నమాట. అత్యంత కఠినమైన కాలపరీక్షకు కూడా తట్టుకుని నిలిచిన అంతటి మొండి జీవి ఉనికి కాస్తా ఇప్పుడు ప్రమాదంలో పడింది. కారణం? మనిషే. అతని పేరాశ పుణ్యమా అని అంతరించిపోయే జాబితాలో చేరిన ఆ చేప జాతిని ఎలాగైనా కాపాడేందుకు క్యూబా సైంటిస్టులు కాలంతో పోటీ పడి మరీ శ్రమిస్తు న్నారు...! అది క్యూబా తీరం వెంబడి పొడవుగా సాగిన ఉప్పునీటి కయ్యలోని జెప్టా చిత్తడి నేలల ప్రాంతం. ప్రాణాంతకమైన వ్యాధులను మోసుకు తిరిగే భయానకమైన దోమలకు పెట్టింది పేరు. అలాంటి ప్రాంతానికి మరో ప్రత్యేకత కూడా ఉంది. డైనోసార్ల కాలంనుంచీ నేటిదా కా మనుగడలో ఉన్న ఒకే ఒక్క చేప జాతి అయిన మంజువారీలకు ప్రపంచంలోకెల్లా ఏకైక ఆవాసమది. పొ డవుగా, సన్నగా, నాజూకుగా, పదునైన పళ్లతో ఉండే ఈ చేప అంతరించే జాబితాలోని జీవజాలంలో ముందువరుసలో ఉంది. దాంతో పాతికేళ్ల క్రితమే ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) తాలూకు అంతరించను న్న జీవుల జాబితాలోకి ఎక్కింది. శతాబ్దాల తరబడి మనిషి సాగించిన విచ్చలవిడి వేటే ఇందుకు ప్రధాన కారణం. దాంతో ఈ సహస్రాబ్దం తొలినాళ్లకల్ల మంజువారీ దాదాపుగా అంతరించిపోయినంత పనైంది! దాంతో ఒక దశలో దానిపై అంతా ఆశలు వదలుకున్నారు! కానీ ఉన్నట్టుండి మూడేళ్లకు అంటే 2003 ప్రాంతంలో జెప్టా చిత్తడినేలల్లో ఈ చేప జాతి మళ్లీ కనిపించింది. దాంతో క్యూబా సర్కారు కళ్లు తెరిచింది. దాన్ని ఎలాగైనా కాపాడేందుకు నడుం బిగించింది. ఈ గురుతర బా ధ్యతను అక్కడి ప్రఖ్యాత జీవ శాస్త్రవేత్త ఆంద్రెస్ హర్టాడో బృందానికి అప్పగించింది. ఆయన వెంటనే రంగంలోకి దిగారు. మంజువారీ చేపలను విడిగా పెంచేందుకు చిత్తడి నేలల సమీపంలోనే యుద్ధ ప్రాతిపదికన ఒక ప్రత్యేక హాచరీని ఏర్పాటు చేశారు. వాటి సంఖ్య హాచరీలో పట్టనంతగా పెరిగిన కొద్దీ పెద్ద వయసు చేపలను చిత్తడి కయ్యల్లోకి వదులుతూ వస్తున్నారు. ఇప్పుడు స్థానిక మత్స్యకారులు తమకు మంజువారీలు తరచూ కనిపిస్తున్నట్టు చెబుతున్నారు. అయితే, "అప్పుడే ఆనందించడానికి లేదు. మంజువారీలకు అవసరమైన ఆహారాన్ని బయటి పరిస్థితుల్లో అందుబాటులో ఉంచడం చాలా కష్టమైన పని. ఆ సవాలును పూర్తిగా అధిగమించినప్పుడే నిజమైన ఆశ ఉన్నట్టు. వీటిని అంతరించే జీవుల జాబితా నుంచి కొన్నాళ్ల తర్వాతైనా బయట పడేయడం సాధ్యమని చెప్ప గలమన్నట్టు"అని వివరించారాయన. క్యూబాలోని చేపలన్నింట్లోకెల్లా మంజువారీ రత్నం వంటిదని గర్వంగా చెబు తారు ఆంద్రెస్. అందుకే ఈ చేపను స్థానికులు క్యూబన్ గార్ అని కూడా మురిపెంగా పిలుచుకుంటారు.

# అంగారకునిపై నేటికీ జీవం?

అంగారకుడు. పూర్తిగా రాళ్లమయం. ఎటు చూసినా పర్వతాలే. అయితే ఆ గ్రహంపైనా ఒకప్పుడు జీవం ఉండేదని సైంటిస్టులు గతంలోనే నిర్ధారించారు. అయితే వందల కోట్ల ఏళ్ల క్రితమే అది నామరూపాల్లేకుండా పోయిందన్నది వాళ్లు ఇప్పటిదాకా చెబుతూ వచ్చిన మాట. అది నిజం కాదని, ఆ తర్వాత కూడా అంగారకునిపై జీవజాలం మనుగడ చాలాకాలం పాటు కొనసాగిందని తాజా పరిశోధన ఒకటి బల్లగుద్ది మరీ చెబుతోంది. ఇంకా చెప్పాల్సి వస్తే, అంగారకుని లోలోపలి పొరల్లో బహుశా ఇప్పుడు కూడా సూక్ష్మజీవజాలం ఉనికి బయటపడ్డా ఆశ్చర్యం లేదన్నది దాని సారాంశం!

### దిబ్బలే రాళ్లయిన వేళ...



అత్యంత ఆసక్తికరంగా ఉన్న ఈ పరిశోధనకు న్యూయార్క్ యూనివర్సిటీ అబుదాబీ (ఎన్‌వైయూఏడీ) సైంటిస్టుల బృందం సారథ్యం వహించింది. ఈ అధ్యయన వివరాలను జియోఫిజికల్ జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధనలో భాగంగా అంగారకునిపై నాసా తాలూకు క్యూరియాసిటీ రోవర్ పరిశోధనలు చేస్తున్న గాలే బిల ప్రాంతంలోని అతి ప్రాచీన ఇసుక దిబ్బలపై ప్రధానంగా దృష్టి సారించారు. లోపలి పొరల్లోని నీటి కారణంగా ఈ ప్రాంతమంతా కొన్ని వందల కోట్ల ఏళ్ల క్రితమే రాళ్లూ గుట్టలమయంగా మారిపోయింది. అంగారకుని మీది ఆ రాళ్ల స్వరూప స్వభావాలను యూఏఈ ఎడారుల్లో అటూ ఇటుగా అలాంటి పరిస్థితుల్లోనే ఏర్పడ్డ అటువంటివే అయిన రాళ్లతో పోల్చి చూశారు. గాలే బిలం సమీపంలోని పర్వత ప్రాంతం నుంచి భారీ నీటి ప్రవాహం ఇసుక దిబ్బల దిగువ పొరలకు ఇంకినట్టు ఈ పరిశోధనకు రీసెర్చ్ అసిస్టెంట్‌గా వ్యవహరించిన భారతీయ శాస్త్రవేత్త విఘ్నేశ్ కృష్ణమూర్తి వివరించారు. "ఆ జలం కొన్ని కోట్ల ఏళ్లపాటు వాటిని కిందినుంచి తడుపుతూ వచ్చింది. ఫలితంగా జిప్సం వంటి ఖనిజాలు పురుడు పోసుకున్నాయి. భూమిపై కూడా ఎడారి ప్రాంతాల్లో అత్యంత సహజంగా కనిపించే ఖనిజాల్లో జిప్సం ఒకటన్నది తెలిసిందే. మా పరిశోధనలో అంతిమంగా తేలింది ఒక్కటే. అంగారకుని తడి నేలలు ఉన్నపళంగా పొడిబారిపోలేదు. అక్కడి ఉపరితలం మీది నదీనదాలు, సరస్సుల వంటివన్నీ పూర్తిగా ఇంకిపోయిన తర్వాత కూడా ఎంతోకొంత జలధార అట్టడుగు పొరల్లో ఉంటూనే వచ్చింది. కనుక మా అంచనా ప్రకారం ఆ ప్రాంతాల్లో సూక్ష్మజీవజాలం నేటికీ ఉనికిలోనే ఉన్నా ఆశ్చర్యమేమీ లేదు" అని ఆయన చెప్పుకొచ్చారు. అదే గనక జరిగితే జిప్సం తదితర ఖనిజాలతో కూడిన గాలే బిలం వంటి ప్రాంతాలే ఆ జీవానికి ఆటపట్టులని తెలిపారు. కనుక భావి అంగారక యాత్రలన్నింటికీ సహజంగానే అలాంటి ప్రదేశాలే లక్ష్యాలుగా మారతాయని కృష్ణమూర్తి వివరించారు. పరిశోధనకు ఎన్‌వైయూఏడీ తాలూకు స్పేస్ ఎక్స్‌ప్లరేషన్ లేబొరేటరీ చీఫ్ దిమిత్రా అట్రీ సారథ్యం వహించారు.



## జిఎస్‌టి సంస్కరణలకి టిడిపి పూర్తి మద్దతు




న్యూఢిల్లీ : బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జిఎస్‌టి కౌన్సిల్ 56వ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. ఈ కౌన్సిల్‌లో జిఎస్‌టి సంస్కరణలపై చర్చించనున్నారు. ప్రధానంగా మానవ వినియోగ వస్తువులపై పడే పన్నుల రేట్లపైనా, వస్త్రాలు వంటి పలు రంగాలు, ఎంఎస్‌ఎంఇలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే విషయాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాబోయే రెండు రోజుల్లో పన్నుల శ్లాబులను తగ్గించడంపై జిఎస్‌టి కౌన్సిల్‌లో చర్చించనున్నారు. ప్రధానంగా 12 శాతం, 28 శాతం శ్లాబులను 5 శాతం, 18 శాతం తగ్గించడంపై చర్చ జరగనుంది. పొగాకు, అల్ట్రా లగ్జరీ వస్తువులతో సహా కొన్ని ఎంపిక చేసిన వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధించేలా కేంద్రం ప్రతిపాదించనుంది. 12 శాతం శ్లాబు కింద ఉన్న బట్టర్, ఫ్రూట్ జ్యూస్‌లు, డ్రైఫూట్స్ వంటివి 99 శాతం వస్తువులు 5 శాతం కిందకు తెచ్చేలా కేంద్రం ప్రతిపాదించనుంది. 28 శాతం శ్లాబు కింద ఉన్న ఏసీలు, ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మిషన్‌లు, గూడ్స్ వస్తువులైన సిమెంట్ ఇతర 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబుకి మార్చేలా నిర్మలా సీతారామన్ ఈ కౌన్సిల్‌లో ప్రతిపాదించనుంది. కేంద్ర ప్రతిపాదనలకు ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీ అయిన టిడిపి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాకు వెల్లడించారు. మరోవైపు ప్రతిపక్షాలిత రాష్ట్రాలకు అందాల్సిన నిధులపైన, ఆదాయాలపైన, జిఎస్‌టి రేటు సంస్కరణలపైన వారు లేవనెత్తాల్సిన అంశాలపై హిమాచల్‌ప్రదేశ్, జార?ండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు కౌన్సిల్ సమావేశానికి ముందు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిఎస్‌టి రేటు సంస్కరణ ప్రతిపాదన అమలు చేస్తే.. తమ రాష్ట్రం రెండు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని నష్టపోవాల్సి వస్తుందని జార?ండ్ ఆర్థికమంత్రి రాధాకృష్ణ కిషోర్ మీడియాకు వెల్లడించారు.

## ఐరాస శాంతి పరరక్షకులపై ఇజ్రాయిల్ గ్రెనేడ్ల దాడి



బీరుట్ : లెబనాన్‌లోని ఐరాస సభ్యులపై ఇజ్రాయిల్ గ్రెనేడ్ల దాడి చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. "గత నవంబర్‌లో యుద్ధ ఒప్పందం ముగిసిన తర్వాత యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్ సిబ్బంది మరియు ఆస్తులపై జరిగిన అత్యంత తీవ్రమైన దాడుల్లో ఇది ఒకటి" అని యుఎన్ తాత్కాలిక దళం (యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్ ) బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. మంగళవారం ఉదయం తమ శిబిరానికి వెళ్లేందుకు రహదారిపై అడ్డంకులను తొలగించేందుకు యత్నిస్తున్న యుఎన్‌శాంతి పరిరక్షకులపై ఇజ్రాయిల్ డ్రోన్లు నాలుగు గ్రెనేడ్లను జారవిడిచాయని లెబనాన్‌లోని యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్ తెలిపింది. ఒక గ్రెనేడ్ యుఎన్ సిబ్బంది, వాహనాలకు 20మీటర్ల దూరంలో పడగా, మరో మూడు 100 మీటర్ల దూరంలో పడినట్లు పేర్కొంది. మార్వాహిన్ గ్రామానికి ఆగేయంగా ఉన్న ఈ ప్రాంతంలో రహదారి క్లియరెన్స్ గురించి యుఎన్‌ఎఫ్‌ఐఎల్ ముందుగానే ఇజ్రాయిల్ సైన్యానికి సమాచారం అందించారని వెల్లడించింది. గతవారం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లెబనాన్‌లో శాంతి పరిరక్షక కమిషన్‌ను 2026 చివరివరకు ఏకగ్రీవంగా పొడిగించింది. ఆ తర్వాత ఏడాది పొడవునా క్రమబద్ధంగా మరియు సురక్షితంగా సభ్యుల కుదింపు మరియు ఉపసంహరణ ప్రారంభమవుతుందని తెలిపింది.

## ప్రపంచం భారత్‌ని విశ్వసిస్తోంది : మోడీ



న్యూఢిల్లీ : నేడు ప్రధాని మోడీ న్యూఢిల్లీలో యశోభూమిలో 'సెమికాన్ ఇండియా' నాల్గవ ఎడిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచం భారత్‌ను విశ్వసిస్తుంది. భారతదేశంతో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి సిద్ధంగా ఉందని మోడీ అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో 40-50 దేశాల నిపుణులు పాల్గొన్నారు. వారినుద్దేశించి మోడీ ప్రసంగించారు. 'ప్రపంచం భారతదేశాన్ని విశ్వసిస్తుందనే నమ్మకం నాకుంది. భారతదేశంతో కలిసి సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించుకోవడానికి ప్రపంచం సిద్ధంగా ఉంది. పెట్టుబడిదారులను స్వాగతించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. భారతదేశంలో తయారుచేయబడింది. రూపొందించబడింది అని ప్రపంచం చెప్పుకునేరోజు ఎంతో దూరంలో లేదు' అని అన్నారు. ఈ సందర్భంగా మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 నమోదైంది. ఈ విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ.. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేసే ప్రయత్నాల వల్ల ఎదురయ్యే సవాళ్లను కూడా భారత్ ఎదుర్కొంది. ఇలాంటి సమయంలో కూడా 7.8 జిడిపి వృద్ధిరేటు నమోదైంది. ఈ వృద్ధి ప్రతి రంగంలోనూ ఉంది అని ఆయన నొక్కి చెప్పారు. గత శతాబ్దం వరకు ఆయిల్ హవా కొనసాగితే.. ఇప్పుడు మాత్రం సెమీకండక్టర్‌లదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'సెమీకండక్టర్ ప్రపంచంలో ఆయిల్ నల్లబంగారం అని చెబుతారు. కానీ చిప్స్ (సెమీకండక్టర్లు) డిజిటల్ వజ్రాలు. మన గత శతాబ్దం చమురు హవా అయితే.. ఇప్పుడు చిన్న చిప్స్ సెమీకండక్టర్లదే. ఈ చిప్ ప్రపంచ అభివృద్ధిని వేగవంతం చేసే శక్తిని కలిగి ఉంది. భారత్ కూడా చిన్న చిప్‌తో ప్రపంచాన్ని నడిపించే రోజు ఎంతో దూరంలో లేదు 'అని మోడీ అన్నారు.

## 2026 ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు భారత్ ఆతిథ్యం




పారిస్ : 2026 బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. 2026 ఆగస్టులో న్యూఢిల్లీ వేదికగా ఈ టోర్నీ జరగనున్నట్లు బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్(బిడబ్ల్యుఎఫ్) సోమవారం ప్రకటించింది. దీంతో 17ఏళ్ల తర్వాత భారత్ వేదికగా మరోసారి అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు జరగనున్నాయి. 2009లో హైదరాబాద్ వేదికగా తొలిసారి బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. 2025 బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఫ్రాన్స్ వేదికగా ఆదివారంతో ముగియడంతో తర్వాత టోర్నమెంట్ ఆతిథ్య హక్కుల ప్రకటనను నిర్వాహకులు వెల్లడించాయి. ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కడంతో భారత బ్యాడ్మింటన్ సమాఖ్య(బారు) అధ్యక్షులు మిశ్రా బిడబ్ల్యుఎఫ్ నిర్వాహకులకు ట్విటర్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్లో పివి సింధు ఓటమిపాలై తృటిలో కాంస్య పతకాన్ని చేజార్చుకోగా.. పురుషుల డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జంట సెమీస్‌లో ఓటమిపాలైనా.. కాంస్య పతకం సాధించిన సంగతి తెలిసిందే. 2025 బిడబ్ల్యుఎఫ్ పురుషుల సింగిల్స్‌లో స్వర్ణ పతకాన్ని షీ-యూకీ(చైనా), విదిత్ శరణ్(మలేషియా) రజత పతకాన్ని, ఆంటోన్సేన్(డెన్మార్క్), విక్టర్ లీ(కెనడా) కాంస్య పతకాన్ని చేజిక్కించుకున్నారు. మహిళల సింగిల్స్‌లో బంగారు పతకాన్ని యమగుచి(జపాన్), చెన్ యుఫీ(చైనా) రజత పతకాన్ని సాధించగా.. అన్-సే యంగ్(కొరియా), వార్దానీ(ఇండోనేషియా) కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు.ు

# కృత్రిమ మేధతో ఉపాధికి ఊతం

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం విరివిగా వినిపిస్తున్న సాంకేతికత. రోజురోజుకు కొత్తపుంతలు తొక్కుతున్నది ఈ రంగం. వ్యాపార, వాణిజ్య, సేవా రంగాల్లో ఈ కృత్రిమ మేధ చాలా ఉపయోగపడుతున్నది. కృత్రిమ మేధ అంటే యంత్రాలు, ముఖ్యంగా కంప్యూటర్ వ్యవస్థల ద్వారా మానవ మేధస్సులో జరిగే ప్రక్రియలను అనుకరించడం. డేటా సేకరణ, డేటా ఎంట్రీ, కస్టమర్ ఫోకస్డ్ బిజినెస్, ఇ- మెయిల్ ప్రతిస్పందనలు, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, ఇన్వాయిస్ జనరేషన్ వంటి యాంత్రికంగా పునరావృతం చేసే రొటీన్ పనులను ఆటోమేషన్ చేసి పనిలో విసుగుదలను తగ్గించి మనిషి మరింత సృజనాత్మకంగా చేసుకోవాల్సిన పనులకు సమయం కల్పిస్తుంది. అనేక మంది మార్కెట్ పరిశోధకులు ఎఐ సమాజంలో అనేక సానుకూల మార్పులను తీసుకువచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉందని, వాటిలో మెరుగైన ఉత్పాదకత, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్యకు ప్రాప్యత పెరగడం వంటివి ఉన్నాయని అంటున్నారు. కానీ మనం ఇప్పుడే దానికి అనుగుణంగా మారాలి. రోబోలు, సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ అసిస్టెంట్లు, హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్, ఆటోమేటెడ్ ఫైనాన్షియల్ ఇన్వెస్ట్‌మెంట్, వర్చువల్ ట్రావెల్ బుకింగ్ ఏజెంట్, సోషల్ మీడియా మానిటరింగ్, మార్కెటింగ్ చాట్ బోట్స్ వంటి రూపాలలో కృత్రిమ మేధ ఇప్పటికే మన నిత్యజీవితంలోకి ప్రవేశించింది. అది సాంకేతిక అభివృద్ధిలో గుణాత్మకమైన, పరిమాణాత్మకమైన పెద్ద మార్పును సూచిస్తున్నది. మరికొందరు, ఎక్కువగా మానవీయంగా పునరావృతమయ్యే మానవ పని రకాల ఉద్యోగాలలో పనిచేసే వారు, ఎఐ, రోబోటిక్స్ ఒక విధ్వంసకశక్తి అని, ఉద్యోగాల భవిష్యత్తు విషయానికి వస్తే అది ఉద్యోగాలను తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని చెబుతారు. కానీ రోబోలు, ఎఐ టెక్నాలజీలు చాలా కొత్త వృత్తులను సృష్టించగలవు, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి. మన దైనందిన జీవితాలను సులభతరం చేస్తాయి, మరింత సౌకర్యవంతంగా చేస్తాయి. కానీ ఎఐ ప్రతికూల శక్తిగా కాకుండా సానుకూల శక్తిగా ఉండటంవైపు మొగ్గు చూపుతోంది. ఉద్యోగాలు, ఆర్థిక వ్యవస్థను ఎఐ ప్రభావితం చేస్తుంది. మెకిన్సే గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం ప్రపంచ సగటు స్థాయిలో దత్తత, శోషణ, ఎఐ లో పురోగతి వారి అనుకరణ ద్వారా సూచించబడినట్లుగా, భవిష్యత్తులో 2030 నాటికి దాదాపు 13 ట్రిలియన్ డాలర్ల అదనపు ప్రపంచ ఆర్థిక కార్యకలాపాలను అందించడానికి తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. నేటితో పోలిస్తే దాదాపు 16% అధిక సంచిత జిడిపిని అందిస్తుంది. ఇది సంవత్సరానికి 1.2% అదనపు జిడిపి వృద్ధికి సమానం. ఒకవేళ అమలు చేయబడితే ఈ ప్రభావం చరిత్ర అంతటా ఇతర సాధారణ-ప్రయోజన సాంకేతికతలతో బాగా సరిపోతుంది. ఇది ప్రధానంగా ఆటోమేషన్ ద్వారా శ్రమను భర్తీచేయడం, ఉత్పత్తులు, సేవలలో




పెరిగిన ఆవిష్కరణల నుండి వస్తుంది. 2030 నాటికి, సగటు అనుకరణ ప్రకారం 70% కంపెనీలు ఎఐ విప్లవాన్ని స్వీకరించి కనీసం ఒక రకమైన ఎఐ సాంకేతికతను అవలంబిస్తాయని, కానీ సగం కంటే తక్కువ కంపెనీలు ఐదువర్గాలను పూర్తిగా గ్రహించాయని అదే నివేదిక పేర్కొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో మనం అభివృద్ధి చేయబోయే అత్యంత విఘాతం కలిగించే సాంకేతిక పరిజ్ఞానాలలో ఎఐ ఒకటిగా ఉండే అవకాశం ఉందని ఫోర్బ్ పేర్కొంది. కృత్రిమమేధ సమాజాన్ని, భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. ఎఐ భవిష్యత్తు మన జీవితాలను చాలా వరకు సరళీకృతం చేయడానికి సహాయపడే అంతులేని అవకాశాలను, అనువర్తనాలను తీసుకువస్తుందని ఫోర్బ్ చెబుతోంది. ఇది మానవాళి భవిష్యత్తు, విధిని సానుకూలంగా రూపొందించడంలో సహాయపడుతుంది. అయితే బెర్నార్డ్ మార్%ఁ% కో మన సమాజంపై కృత్రిమ మేధ పరివర్తనాత్మక ప్రభావం వల్ల అన్ని రకాల ఉద్యోగాలు, పరిశ్రమలపై విస్తృత శ్రేణి ఆర్థిక, చట్టపరమైన, రాజకీయ, నియంత్రణ ప్రభావాలను చూపుతుందని చెబుతోంది. మెరుగైన ఉత్పాదకత, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్యకు ప్రాప్యతను పెంచడం వంటి అనేక సానుకూల మార్పులను ఎఐ ప్రస్తుతం, భవిష్యత్తులో తీసుకురాగల సామర్థ్యాన్ని కలిగి ఉందని ఈ విషయం తెలిసిన ఇతరులు అంటున్నారు. ఎఐ ఆధారిత సాంకేతికతలు సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి. 2030 నాటికి 20-50 మిలియన్ల కొత్త ఉద్యోగాలు వస్తాయని అంచనా వేయగా ఎఐ ఆరోగ్య సంరక్షణ, ఔషధాలు, ఇతర పరిశ్రమలలో ఉద్యోగాలను సృష్టిస్తోంది. శ్రామిక శక్తిపై ఎఐ ప్రభావం బహుముఖంగా ఉంటుంది. ఇందులో పునరావృతమయ్యే నిత్యకృత్యాల పనుల ఆటోమేషన్, మారుతున్న నైపుణ్య అవసరాలు, ఉద్యోగ స్థానభ్రంశం ఉంటాయి. ఇది ఉద్యోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది మరింత సంక్లిష్టమైన, సృజనాత్మక పనిపై దృష్టి పెట్టడానికి వారిని స్వేచ్ఛగా చేస్తుంది. అయితే ఇది ఉద్యోగ స్థానభ్రంశం, కొన్ని రకాల ఉద్యోగాల డిమాండ్‌లో మార్పుల గురించి ఆందోళనలను కూడా సృష్టిస్తుంది. మెకిన్సే కంపెనీ నివేదిక ప్రకారం 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఎఐ 20-50 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ప్రకారం 2025 నాటికి, ఎఐ ప్రపంచవ్యాప్తంగా 75 మిలియన్ల ఉద్యోగాలను స్థానభ్రంశం చేస్తుంది. కానీ 133 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది. దీని అర్థం ప్రపంచవ్యాప్తంగా 58 మిలియన్ల ఉద్యోగాలు పెరుగుతాయి. అయితే కొన్ని పరిశ్రమలలో ఇప్పటికీ గణనీయమైన ఉద్యోగ స్థానభ్రంశం ఉంటుంది. కృత్రిమమేధ ఉద్యోగాలను తొలగిస్తుందని, నిరుద్యోగాన్ని పెంచుతుందని తరచుగా భావించబడుతుంది. ఇంటర్నెట్, దాని ప్రారంభ దశలో ఉన్నప్పుడు కూడా ఇదే భావించబడింది, కానీ ఇంటర్నెట్ చాలా కొత్త ద్వారాలను తెరిచింది, ఆ సమయంలో ఎవరూ ఊహించని కొత్త పని అవకాశాలను వ్యక్తులకు అందించింది. కృత్రిమ మేధ పురోగతితో అదే విషయం సాధ్యమేనని మనం చెప్పగలం. ప్రస్తుత పరిస్థితిలో ఉత్తమ ఫలితాలను పొందడానికి మానవునితో కూడిన హైబ్రిడ్ బృందంతో పాటు కృత్రిమమేధ అవసరమని తేల్చవచ్చు. ముందున్నదంతా ఎఐ యుగమే. దీంతో ఇప్పటికే చాలా టెక్నాలజీ, ఫార్మా, కార్లు, ఇన్సూరెన్స్ ఏజెన్సీ, మొబైల్ కంపెనీలు ఎఐని విరివిగా ఉపయోగిస్తున్నాయి. - ప్రస్తుతం నిత్యావసర వస్తువుగా మారిన సెల్‌ఫోన్లలో కూడా ఎఐ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఎఐ కోర్సులు చేసినవారికి ప్రభుత్వ, ప్రైవేట్, విద్యా సంస్థలు, మిలిటరీ, రోబోటిక్స్, స్పేస్, మార్కెటింగ్, హెల్త్‌కేర్ రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయి. యాపిల్, ఫేస్‌బుక్, ఐబిఎం, యాక్సెంచర్, అమెజాన్, ఫ్రాక్టల్ అనలిక్స్, ఇంటెల్, శాప్‌ల్యాబ్స్, సొసైటీ జనరాలి, మైక్రోసాఫ్ట్, అడోబ్, అటోస్, ఎన్‌విడియా, టెక్ మహీంద్రా వంటి తదితర సంస్థలు ఎఐ చేసినవారిని రిక్రూట్ చేసుకుంటున్నాయి. ఇలా చాల రకాల ఉద్యోగ, ఉపాధి కల్పనలో ఎఐ పాత్ర కీలకంగా మారింది

# వినాశకాలే ట్రంప్ విపరీత బుద్ధి!


తాచెడ్డ కోతి వనమెల్లా చెరిచిందనే సామెత అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ విషయంలో రుజువైంది. రష్యానుంచి భారత్ చమురును భారీయెత్తున కొనుగోలు చేస్తోందనే సాకుతో యాభై శాతానికి పైగా సుంకాలు విధించిన ఈ మహానుభావుడు, అది చాలదన్నట్లు భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలంటూ ఐరోపా దేశాలకు పిలుపునివ్వడం తెంపరితనం కాక మరేమిటి? తమ మాదిరే భారత్‌పై ఆంక్షలు విధించాలన్న విజ్ఞప్తికి ఆయా దేశాలనుంచి స్పందన లేకపోవడం ట్రంప్‌కు ఒక విధంగా చెంపపెట్టే! ఆసియాలో భారత్‌తో కోరి విరోధం తెచ్చుకుంటే తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కున్నట్లు అవుతుందనే వాస్తవం ఐరోపా దేశాలకు తెలుసు కాబట్టే ట్రంప్ మాదిరి దూకుడుగా నిర్ణయం తీసుకోకుండా విజ్ఞతతో వ్యవహరిస్తున్నాయి. వాస్తవానికి, రష్యానుంచి భారీయెత్తున చమురు కొనుగోలు చేస్తున్న దేశాలలో అగ్రస్థానం చైనాది. రష్యా మొత్తం క్రూడాయిల్ ఎగుమతుల్లో చైనా కొనుగోళ్లు 47 శాతానికి పైమాటే. ఈ జాబితాలో భారత్ 38 శాతంతో రెండోస్థానంలో ఉంది. ఇలా చూస్తే, చమురు కొనుగోళ్ల ద్వారా రష్యా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న దేశాలలో ప్రథమ స్థానం చైనాదే అయినా ఆ దేశంపై ఆంక్షలు విధించకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక అమెరికా లెక్కలు వేరు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, దానిని శుద్ధి చేసి, ప్రపంచ మార్కెట్లో విక్రయిస్తోంది. ఈ చమురును కొనుగోలు చేస్తున్నవాటిలో ఐరోపా దేశాలు కూడా ఉండటమే ట్రంప్ ముందరి కాళ్లకు బంధం వేస్తోంది. చైనాపై అధిక సుంకాలు విధిస్తే, ప్రపంచ చమురు మార్కెట్ అతలాకుతలమవుతుంది. ఆ ప్రభావం ఐరోపాతో సహా అన్ని దేశాల మీదా పడుతుంది. మరో సంగతి ఏమిటంటే, ఐరోపాకు చెందిన కొన్ని దేశాలు కూడా రష్యానుంచి చమురును కొనుగోలు చేస్తున్నాయి. మాస్కో ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కాకుండా చమురు కొనుగోళ్లకు అడ్డుకట్ట వేయాలని, ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పాడాలనే చిత్తశుద్ధి ఉంటే ఒక్క భారత్‌ను మాత్రం అదుపులో పెట్టాలనుకోవడం వల్ల ఒరిగేదేం ఉండదు. చైనాతో పోలిస్తే భారతీయ ఎగుమతుల విలువ చాలా స్వల్పం. కాబట్టి ఆంక్షలు విధించడం ద్వారా భారత్‌ను ఇట్టే దారికి తెచ్చుకోవచ్చునన్న ట్రంప్ అంచనాలు పురిట్లోనే సంధికొట్టాయి. పైపెచ్చు, ఈ వివాదం భారతదేశ ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా మారింది. అదే సమయంలో భారత్‌కు చైనా స్నేహహస్తం అందించడంతో ఒక్కసారిగా దౌత్యసంబంధాలలో కొంగొత్త మార్పులు చోటు చేసుకున్నాయి. ఇప్పటికే బ్రిక్స్ సభ్యత్వ దేశాల మధ్య చివుళ్లు వేస్తున్న స్నేహబంధం ట్రంప్ పుణ్యమాని మరింత బలోపేతమైంది. చైనా, రష్యా, భారత్ చేతులు కలపడం, తాజాగా తియాన్ జిన్ నగరంలో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు వేదికగా మోడీ,



షీ జిన్‌పింగ్, పుతిన్ వాణిజ్య, దౌత్య సంబంధాల బలోపేతం విషయమై చర్చలు సాగించడం అమెరికాకు సుతరామూ ఇచ్చగించదనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో బ్రిక్స్ దేశాలపై ట్రంప్ ఆంక్షల కొరడా ఝళిపించినాఆశ్చర్యపోనక్కరలేదు. ఇప్పటికే బ్రిక్స్ సభ్యత్వ దేశాలైన ఇండియా, బ్రెజిల్ పై చెరో 50 శాతం చొప్పున, చైనా, దక్షిణాఫ్రికాపై చెరో 30 శాతం చొప్పున సుంకాలు విధిస్తున్న అమెరికా, తియాన్ జిన్‌లో చోటు చేసుకునే పరిణామాలను బట్టి ఇతర దేశాలపైనా సుంకాలు పెంచే అవకాశం లేకపోలేదు. పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి తెర దించేందుకు ఏర్పడిన కూటమిగా భావిస్తున్న ట్రంప్, ఇదివరకే బ్రిక్స్ దేశాలపై అదనపు సుంకాలు విధిస్తానంటూ హెచ్చరించిన సంగతి తెలిసిందే. తన అర్థం పర్థం లేని విధానాలతో స్నేహితులను కూడా శత్రువులను చేసుకుంటున్న ట్రంప్, జరగబోయే అనర్థాలను ఊహించలేకపోతున్నారు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అంటూ నినదించి, అమెరికన్లకు అరచేతిలో వైకుంఠం చూపించి పదవిలోకి వచ్చిన ట్రంప్, వాస్తవానికి అమెరికాను అగ్రస్థానంలో నిలబెట్టడం అటుంచి, ఆ దేశ పరువును బజారుకీడుస్తున్నారు. ట్రంప్ లోపభూయిష్టమైన విధానాల కారణంగా బ్రిక్స్ మరింత బలోపేతమైతే, అది అమెరికా అభివృద్ధికి పెనుసవాలుగా మారుతుందని ఇప్పటికే పలువురు ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాలర్‌పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ కరెన్సీని ఏర్పాటు చేసుకోవాలన్నది బ్రిక్స్ దేశాల అభిమతం. ఇప్పటివరకూ ఉప్పూనిప్పూలా ఉన్న చైనా, భారత్ తాజాగా చేతులు కలిపిన నేపథ్యంలో బ్రిక్స్ ఆశయం నెరవేరితే అమెరికా తాను తీసుకున్న గోతిలో తానే పడటం ఖాయం.


# కులవివక్ష లేనిదెక్కడ?

భారతదేశంలో కులవ్యవస్థ ఉన్నంతకాలం విప్లవం సాధ్యపడదు అని ఓ కమ్యూనిస్టు యోధుడు అన్నట్లుగా ఎక్కడో చదివిన జ్ఞాపకం. ఎంతో అనుభవం, అధ్యయనంతో చెప్పిన ఈ మాట అక్షరాలా నిజమే అని మన నడకనే తెలియజేస్తోంది. తరతరాలుగా వస్తున్న పెత్తనాన్ని వదులుకోవడానికి పైకులాలు సిద్ధపడడం లేదు. ఉన్నత కులాల చేతుల్లో నాయకత్వం, ఆధిపత్యం ఉన్నంతకాలం దిగువ కులాల బతుకుల్లో మార్పు రావడం అసంభవం. పైవారు తమ పెత్తనాన్ని వదులుకోరు. కిందివాళ్లకు నాయకత్వ అవకాశాలు లభించవు. కులమే ఈ దేశంలోని మనుషులను ఎన్నడూ అతుక్కోలేని ముక్కలుగా విడదీస్తోంది. పుట్టుకతోనే కులం ముద్ర పడుతుంది కాబట్టి మనిషి గుర్తింపు ఇక్కడ కులంతోనే మొదలవుతుంది. కులం ఎంతదాకా మనిషిలోకి చొచ్చుకుపోయిందంటే వ్యక్తి ప్రవర్తనలోను అది ప్రతిఫలిస్తుంది. జన్యువులో, రక్తంలో ఇంకిపోయినట్లు కులం ఛాయలు మనిషి నడవడికలోనూ గమనించవచ్చు. ఒకరి మాట, మర్యాద తీరును తప్పుపడుతూ 'ఆ కులమే అంత!' అని అంటుంటారు. అంటే కులం మనిషి వ్యక్తిత్వ నిర్మాణంలోనూ, మూర్తిమత్వంలోనూ ప్రభావం చూపుతోందన్నమాట. అందుకే ఎవరైనా తాను డికాస్టిఫై అయ్యాను అని చెప్పినా ఆయన ప్రవర్తనలో కులం లక్షణాలు చచ్చిపోవు. కులాంతర వివాహాల్లో సైతం దొరికిన సంబంధాన్ని బట్టి కిందికులాల వాళ్లు పైకెదిగినట్లు సంబరపడితే, పైకులాలవాళ్లు ఏదో త్యాగం చేసినట్లు భావిస్తారు. పై కులాలవారికి ఉన్నంత సామాజిక భద్రత, నలుగురిలో తిరిగే ధీమా నిమ్నజనాలకు ఉండదు. పైవారి నడక, చూపు, మాట అన్నీ ఓ లెవల్లో ఉంటాయి. కులం పేరు చెప్పుకోడానికి ఆసక్తి చూపుతారు. అదే కింది వారికైతే ఒకరి ఇంట్లోకి అడుగుపెట్టాలన్నా బెదురే. చేయి కలపాలన్నా జంకే. నీళ్లు తాకడానికి భయం. కులం ప్రస్తావన రాకుండా గడిస్తే బాగుండు అని కోరుకుంటారు. అడిగితే చెప్పడానికి ముందే వెన్నులోవణుకు మొదలవుతుంది. నేను ఫలానాఅని చెప్పగానే ఎదుటి వారి ముఖంలో మారే వర్ణాలు చూసి మనసు తల దించుకుంటుంది. సరే.. నిన్ను పక్కన కూచోనిస్తాను లే, మా కప్పులో టీ పోస్తానులే అనే గొప్ప దయగల చూపు నిలువునా దహించివేస్తుంది. ఈ మంట తాకాలంటే కింది కులంలో పుడితే తప్ప అర్థం కాదు. ఆ వివక్ష ఒకరికి నోటితో చెబితే తలకెక్కేది కాదు. గాయపడ్డవాడికే ఆ బాధ తెలిసినట్లు కులం తక్కువ వారికే ఆ చీత్కారాల, అమర్యాదల నొప్పి తెలుస్తుంది. ఉద్యోగాలు చేసే చోట రిజర్వేషన్ గాడు అని చిన్నచూపు చూస్తారు. అద్దె ఇంటికి వెదికితే చదువు, ఉద్యోగం కన్నా కులం మొదటి అర్హత అవుతుంది. ఇల్లు బాగుంది. అద్దె ఎంతైనా ఇస్తాం అన్నాక 'మీరేమిట్లు?' దగ్గర విశ్వాసం వీగిపోతుంది. కొలీగ్స్ అంతా కలిసి ఉన్నట్లే పైకి కనిపిస్తుంది. వారి ఇళ్లల్లో ఏదైనా ఫంక్షన్ ఉంటే వాట్సాప్‌లో ఆ మెసేజి రాదు.




పోనీ పిలిచారు అనుకుంటే అడుగడుగునా కులం వెనుకబాటు గుర్తొచ్చేలా చూస్తారు. ఎందుకు వచ్చామురా అనేలా ఉంటుంది పరిస్థితి. ఈ 21 శతాబ్దంలో ఇలా ఉందా అని అనుమానం వ్యక్తం చేసేవారు ఉంటారు. ఈ మధ్య ఓ ఊర్లో జరిగిన సమావేశంలో ఆ ఊరి సర్పంచ్ జనంలో కలిసి దూరంగా నిలబడితే 'అక్కడున్నారేం.. పక్కకు రండి' అని పిలుస్తాడు వచ్చిన నేత. ఆయన ఎస్‌సి అని పక్కనున్న మహిళ ఒకరు ఆయనకు వినబడేలా చెబుతుంది. 'పర్వాలేదు. వచ్చి కింది వరుసలో నిలబడు' అని ఆ నాయకుడు ఔదార్యం చూయిస్తాడు. ఈ దృశ్యమంతా వీడియోగా వైరల్ అయింది. తక్కువ కులపు ప్రజాప్రతినిధులతో కాళ్లకు షూ తొడిగించుకున్న మహానాయకులు ఉన్నారు. ఆయన వంగలేక అలా సాయం తీసుకున్నాడు అని సవరింపులు వచ్చాయి. అదంతా పచ్చిబుకాయింపు. మీ లీడర్‌తో నేను నా చెప్పులు మోయించగలను అని అక్కడి జనాలకు ఆయనిచ్చే హెచ్చరిక అది. పేరుకే ప్రజాస్వామ్య, పౌర సంఘాలు కాని వరుసగా పైకులాల వారే వీటిలో నాయకులు, కింది వారు కార్యకర్తలు. విప్లవ గ్రూపుల్లోనూ ఇదే తంతు నడుస్తోందని పార్టీ నుంచి బయటికి వచ్చిన బహుజనులు చెబుతుంటారు. ఆ పెత్తనం భరించలేకనే వదిలేశామని అన్నవారు కూడా ఉన్నారు. సినిమా, పత్రికా రంగాల్లో బహుజనుల స్థానం తొలి వరుసలో ఉండదు. కులవృత్తులు చేసే కుటుంబాల్లోంచి వచ్చారు కాబట్టి వీరికి కళలపై పట్టు, పరిజ్ఞానం ఉండదని ముందే స్టాంపు వేసేస్తారు. పెద్ద కులాలవారికి ఉదారంగా నిచ్చెనలు దొరికితే కిందివారిని నిర్దాక్షిణ్యంగా పాములు మింగేస్తాయి. ఇష్టంగా ఎంచుకున్న ఫీల్డ్ కాబట్టి రాజీపడి బతకాల్సిందే. ఇలా కుల వివక్షలేని రంగం ఏదైనా ఉందా అని వెదికితే ఒక్కటీ దొరకదు. హిందువుల్లో వర్ణవ్యవస్థ ఉండాల్సిందే అనే వర్గమే నేడు దేశాన్ని పాలిస్తోంది. ఈ కులంలో ఎందుకు పుట్టాను అని ఒక మనిషి బాధ పడని రోజు మన దేశంలో కనుచూపు మేరలో లేదు.

# స్కైరూట్ ఏరోస్పేస్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రారంభించి.. విక్రమ్-1 రాకెట్‌ని ఆవిష్కరించిన ప్రధాని మోదీ

హైదరాబాద్ రావిర్యాలలోని స్కైరూట్ ఏరోస్పేస్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలి ప్రైవేటు కమర్షియల్ రాకెట్ విక్రమ్-1ను ఆవిష్కరించారు.

స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ సంస్థ కావడం విశేషం. ఈ సందర్భంగా స్కైరూట్ బృందానికి ప్రధాని అభినందనలు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ అంతరిక్షంలో ఇది మైలురాయిగా పేర్కొన్నారు. భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక అని, భారత అంతరిక్ష రంగం భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయం భారత యువశక్తికి స్ఫూర్తినిస్తుందని.. సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైందన్నారు. వ్యవసాయం, వాతావరణ అంచనాల్లో మరింత విజ్ఞానం సాధించాలని పిలుపునిచ్చారు. స్పేస్ సెక్టార్‌లో కో ఆపరేటివ్, ఎకో సిస్టమ్‌ను తీసుకువచ్చామని.. జన్‌జీ అనుకున్నది సాధించేలా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. అంతరిక్ష రంగంలో కేంద్రం ఇస్తున్న మద్దతు వల్లే స్టార్టప్‌లు వస్తున్నాయని, ప్రైవేటు రంగంలోనూ అంతరిక్ష సంస్థలు పుట్టుకొస్తున్నాయన్నారు. జన్‌జీ ఇంజినీర్లు, డిజైనర్లు, కోడర్స్, సైంటిస్టులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్లోబల్ శాటిలైట్ వ్యవస్థలో భారత్ లీడర్‌గా మారనుందన్నారు. స్కైరూట్ లాంచింగ్‌తో యువతలో నమ్మకం పెరుగుతుందన్న ఆయన.. భారతీయ స్పేస్ సెక్టార్‌లో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. ప్రపంచంలో చిన్న శాటిలైట్లకు డిమాండ్ పెరిగిందని.. రాబోయే కాలంలో శాటిలైట్ ఎకానమీ భారీగా పెరుగుతుందన్నారు. ప్రపంచంలోని పలు దేశాల్లో మాత్రమే అంతరిక్ష పరిజ్ఞానం ఉందని.. భారత శాటిలైట్లు తక్కువ ఖర్చుతో నమ్మదగినవని చెప్పారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహా పలువురు హాజరయ్యారు. విక్రమ్-1 అనేది ఓ సాంకేతిక అద్భుతం. ఇది ఎర్త్ లో ఆర్బిట్‌కి దాదాపు 300 కిలోల పేలోడ్స్‌ను మోసుకు వెళ్లేలా రూపొందించారు. కార్బన్ ఫైబర్ బాడీతో తీర్చిదిద్దారు. విక్రమ్ సిరీస్‌కు ఇండియన్ స్పేస్ ప్రోగ్రామ్ వ్యవస్థాపకుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ పేరును పెట్టారు. భారత్ అవసరాలకు మాత్రమే కాకుండా విదేశాలకు చెందిన శాటిలైట్లను సైతం నింగిలోకి మోసుకువెళ్లే లక్ష్యంతో ఈ రాకెట్‌ను అభివృద్ధి చేశారు. విక్రమ్-1 రాకెట్‌కు బహుళ శాటిలైట్లను ఒకేసారి కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం ఉంది. ఏ ప్రయోగ ప్రదేశం నుంచి అయినా 24 గంటల్లో దీన్ని సమీకరించి ప్రయోగించవచ్చని కంపెనీ స్పష్టం చేసింది. విక్రమ్ ప్రపంచ ఉపగ్రహ ప్రయోగ పర్యావరణ వ్యవస్థలో దేశాన్ని భవిష్యత్ అగ్రస్థానంలో నిలుపుతుంది. ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు, ఐఐటీ పూర్వ విద్యార్థులు పవన్ కుమార్ చందన, నాగ భరత్ ఢాకా స్థాపించిన స్కైరూట్ 2022లో భారతదేశపు తొలి ప్రైవేట్ సబ్ ఆర్బిటల్ రాకెట్ ప్రయోగం విక్రమ్-ఎస్‌తో చరిత్ర సృష్టించారు.

# రోదసిలో ఏఐ డాటా సెంటర్లు.. టెక్ దిగ్గజ సంస్థల పోటీ

## భూమిపై ఖర్చులు భారీగా పెరిగిపోవడమే కారణం

న్యూఢిల్లీ : అత్యాధునిక కృత్రిమ మేధ మోడల్స్‌ను భూమిపై నిర్వహించడం మోయలేని భారంగా మారుతుండటంతో గూగుల్, ఎన్‌విడియా, అమెజాన్, స్పేస్‌ఎక్స్ వంటి బిగ్ టెక్ కంపెనీలు అంతరిక్షంవైపు చూస్తున్నాయి. విద్యుత్తు ఖర్చులు ఆకాశాన్ని తాకుతుండటం, అత్యధిక పనితీరును ప్రదర్శించే జీపీయూలు విడుదల చేసే ఉష్ణాన్ని కూలింగ్ సిస్టమ్స్ తట్టుకోలేకపోతుండటం వల్ల ఏఐ కంప్యూట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కక్ష్యలోకి తరలిస్తే బాగుంటుందని ఈ కంపెనీలు భావిస్తున్నాయి. ఏఐ డాటా సెంటర్లకు విపరీతమైన విద్యుత్తు అవసరమవుతుంది. ఉపగ్రహాలు సౌరశక్తిపై పని చేస్తాయి. ఫలితంగా నిర్వహణ వ్యయాలు పెద్ద ఎత్తున తగ్గుతాయి. ఏఐ సర్వర్లు అత్యధిక స్థాయిలో ఉష్ణాన్ని విడుదల చేస్తాయి. ప్రస్తుతం ఉపయోగిస్తున్న కూలింగ్ సిస్టమ్స్ చాలా ఖరీదైనవి, వనరులపై పెను భారం మోపేవి. అదే అంతరిక్షంలో అయితే, శూన్యం, నిరంతర రేడియోధార్మిక వాతావరణం వల్ల ఉష్ణం చల్లబడే ప్రక్రియ కోసం సంప్రదాయ మౌలిక సదుపాయాలు అక్కర్లేదు. ఇవన్నీ కలిసి కక్ష్యవైపు చూసేలా టెక్ కంపెనీలను ప్రోత్సహిస్తున్నాయి.

### ప్రాజెక్ట్ సన్‌కేచర్

సౌరశక్తి ఆధారిత ఉపగ్రహాల సమాహారాన్ని ఏర్పాటు చేయడంపై గూగుల్ దృష్టి పెట్టింది. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ, భూమిపైగల పవర్ గ్రిడ్స్ లేదా కూలింగ్ సిస్టమ్స్‌పై ఆధారపడకుండా కార్యకలాపాలను నిర్వహించడానికి



ప్రాజెక్ట్ సన్‌కేచర్ ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతానికి ఇది ఆలోచనల దశలో ఉందన్నారు.

### ఎన్‌విడియా, స్టార్‌క్లౌడ్

ఎన్‌విడియాలో భాగమైన స్టార్టప్ కంపెనీ స్టార్‌క్లౌడ్ పూర్తిగా సౌరశక్తితో పని చేసే ఉపగ్రహాన్ని నిర్మిస్తున్నది. భూమిపై వనరుల పరిమితులను అధిగమిస్తూ, విస్తృతంగా ప్రాసెసింగ్ చేయగలిగే ఆర్బిటాల్ ఏఐ సూపర్‌కంప్యూటర్‌ను సృష్టించాలన్నదే స్పష్టమైన లక్ష్యం. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మాటల్లో చెప్పాలంటే, రానున్న ఒకటి లేదా రెండు దశాబ్దాల్లో స్పేస్ బేస్డ్ ఏఐ కంప్యూట్ క్లస్టర్లు సాధారణ విషయంగా మారుతాయి. స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ, స్టార్‌లింక్ వీ3 శాటిలైట్స్‌ను ఆర్బిటాల్ ఏఐ కంప్యూట్ యూనిట్స్‌గా స్పేస్‌ఎక్స్ మార్చవచ్చునని చెప్పారు.

# ఏఐ వెలిగించిన కిరణం!




## దారి తప్పిన చిన్నారి.. 17 ఏళ్ల తర్వాత ఇంటికి..

అనగనగా ఓ చిన్నారి.. ఐస్‌క్రీమ్ కొనుక్కోవడానికి ఇంటి గడప దాటింది. అంతే.. తప్పిపోయింది. ఇంటి చిరునామా మరిచిపోయింది. దశాబ్దంన్నరకు పైగా సాగిన ఆ కన్నీటి కథకు, ఆధునిక సాంకేతికత అనూహ్యమైన ముగింపు పలికింది. దశాబ్దం క్రితం నమోదైన ఓ 'మిస్సింగ్ గర్ల్' ఫిర్యాదు, అత్యాధునిక ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికత... వెరసి ఓ పాకిస్తానీ యువతిని 17 ఏళ్ల తర్వాత తన కుటుంబంతో తిరిగి కలిపాయి. 2008లో ఇస్లామాబాద్‌లో తప్పిపోయిన కిరణ్ అనే బాలిక.. ఇప్పుడు 27 ఏళ్ల యువతిగా ఎదిగి కన్నవారి ఒడికి చేరుకుంది. 'నేను ఏడుస్తూ ఒంటరిగా ఉన్నాను. అప్పు డు ఎవరో ఒక దయామయి నన్ను ఇస్లామాబాద్‌లోని ఎధీ సెంటర్‌కు తీసుకెళ్లినట్టు గుర్తు. అప్పట్లో నాకు ఏమీ గుర్తు లేదు'.. అని కిరణ్ గుర్తు చేసుకుంది. కొద్ది రోజుల్లోనే, మానవతామూర్తి దివంగత అబ్దుల్ సత్తార్ ఎధీ భార్య బిల్కిస్ ఎధీ.. కిరణ్‌ను కరాచీకి తీసుకెళ్లారు. అప్పటి నుండి, ఎధీ ఆశ్రయంలో.. బిల్కిస్ సంరక్షణలో కిరణ్ పెరిగింది. కిరణ్ తల్లిదండ్రుల ఆచూకీ కోసం ఇస్లామాబాద్‌కు పలుమార్లు వెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని ఎధీ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

### పట్టు వదలని 'ఎధీ' ప్రయత్నం

ఎధీ ఫౌండేషన్ ప్రస్తుత చైర్‌పర్సన్ ఫైసల్ ఎధీ భార్య సభా ఫైసల్ ఎధీ మాట్లాడుతూ.. కిరణ్ తల్లిదండ్రులను గుర్తించడానికి ఇస్లామాబాద్‌కు ఎన్నిసార్లు వెళ్లినా ఫలితం దక్కలేదన్నారు. ఆశలు సన్నగిల్లిన సమయంలో, ఫౌండేషన్ ఈ ఏడాది మొదట్లో పంజాబ్‌లో 'సేఫ్ సిటీ ప్రాజెక్ట్'లో పనిచేస్తున్న సైబర్ సెక్యూరిటీ నిపుణుడు నబీల్ అహ్మద్‌ను సంప్రదించింది. 'మేము అతనికి కిరణ్ ప్రస్తుత ఫొటోలు, ఆమె బాల్యం గురించి తెలిసిన స్వల్ప సమాచారాన్ని అందజేశాం'.. అని సభా వివరించారు. కేసును సవాలుగా తీసుకున్న నబీల్, ఇస్లామాబాద్ పోలీస్ స్టేషన్‌లో దశాబ్దం క్రితం నమోదైన 'మిస్సింగ్ గర్ల్' రిపోర్ట్‌ను గుర్తించారు. ఆ రిపోర్ట్‌లోని పాత ఫొటోలు, కిరణ్ ప్రస్తుత ఫొటోలను, అత్యాధునిక ఏఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్, ట్రాకింగ్ సాఫ్ట్‌వేర్ల సహాయంతో విశ్లేషించారు. పాత రూపానికి, ప్రస్తుత రూపానికి పోలికలను ఏఐ అత్యంత కచ్చితత్వంతో అందించడంతో, కిరణ్ కుటుంబాన్ని గుర్తించడం సాధ్యమైంది.

### నా కూతుర్ని చూస్తాననుకోలేదు

టైలర్‌గా పనిచేసే అబ్దుల్ మజీద్, తానే కిరణ్ తండ్రినని ధ్రువీకరిస్తూ కరాచీకి చేరుకున్నారు. 'కిరణ్ ఫొటోలను పత్రికల్లో వేయించినా ప్రయోజనం లేకుండా పోయింది. నా కూతురిని చూస్తానని ఆశ వదులుకున్నాను'.. అని మజీద్ భావోద్వేగానికి లోనయ్యారు. సేఫ్ సిటీ ప్రాజెక్ట్ అధికారులు తనను సంప్రదించినప్పుడు ఆ ఆనందాన్ని వర్ణించలేనని తెలిపారు. 'ఇక్కడి నా కుటుంబ సభ్యులను (ఎధీ ఆశ్రయం) వదిలి వెళ్లడం బాధగా ఉన్నా, బిల్కిస్ ఆపాకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని'.. అని కిరణ్ సంతోషంగా వీడ్కోలు పలికింది. ఏఐ సాంకేతికత సాయంతో ఎధీ ఆశ్రయం నుండి.. తన కుటుంబానికి చేరిన అయిదో యువతి కిరణ్ కావడం విశేషం. కాలం చెరిపేసిన గతాన్ని, ఏఐ సాంకేతికత చెక్కు చెదరకుండా తిరిగి లిఖించింది... ఇది సైన్స్, సెంటిమెంట్ మేళవించిన అద్భుతం.

# గంభీర్‌పై వేటు తప్పదా?.. బీసీసీఐ నిర్ణయం ఇదే!

సొంతగడ్డపై టెస్టుల్లో టీమిండియాకు మరోసారి ఘోర పరాభవం ఎదురైంది. గతేడాది న్యూజిలాండ్ చేతిలో 3-0తో వైట్‌వాష్ అయిన భారత జట్టు.. తాజాగా సౌతాఫ్రికా చేతిలో 2-0తో క్లీన్‌స్వీప్ అయింది. ముఖ్యంగా గువాహటి వేదికగా రెండో టెస్టులో కనీవినీ ఎరుగని రీతిలో 408 పరుగుల భారీ తేడాతో పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో హెడ్‌కోచ్ గౌతం గంభీర్ పై విమర్శల వర్షం కురుస్తోంది. టెస్టు క్రికెట్ కోచ్‌గా అతడు పనికిరాడని.. వెంటనే పదవి నుంచి తొలగించాలంటూ సోషల్ మీడియా వేదికగా డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు.

### కోచ్‌గా ఎలాంటి అనుభవం లేకపోయినా..

టీ20 ప్రపంచకప్-2024 టోర్నమెంట్లో భారత్ చాంపియన్‌గా నిలిచిన తర్వాత రాహుల్ ద్రవిడ్ హెడ్‌కోచ్‌గా తప్పుకోగా.. గంభీర్ అతడి స్థానాన్ని భర్తీ చేశాడు. అంతకుముందు కోచ్‌గా గంభీర్‌కు ఎలాంటి అనుభవం లేకపోయినా భారత క్రికెట్ నియంత్రణ మండలి అతడిపై నమ్మకం ఉంచి గురుతర బాధ్యతను అప్పగించింది. అయితే, గౌతీ వచ్చిన తర్వాత టీమిండియా పరిమిత ఓవర్ల క్రికెట్లో మెరుగ్గానే రాణిస్తోంది. ఆదిలో శ్రీలంక పర్యటనలో దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత తొలిసారి వన్డే సిరీస్‌ను కోల్పోయింది భారత్. ఆ తర్వాతి ద్వైపాక్షిక సిరీస్‌లలో అదరగొట్టిన టీమిండియా.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025, ఆసియా టీ20 కప్-2025 టోర్నమెంట్లలో చాంపియన్‌గా నిలిచి సత్తా చాటింది.



### ద్రవిడ్‌కే ఆ క్రెడిట్

కానీ చాంపియన్స్ ట్రోఫీలో దక్కిన విజయాన్ని గంభీర్ ఖాతాలో వేసేందుకు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అంగీకరించలేదు. ద్రవిడ్ భాయ్ తయారు చేసిన జట్టుతోనే ఇది సాధ్యమైందంటూ చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు టైటిల్‌కు అందించిన హిట్‌మ్యాన్ వ్యాఖ్యానించాడు.

### పొమ్మనలేక పొగబెట్టి.. ప్రయోగాలతో కొంపముంచి..

ఇదిలా ఉంటే.. టెస్టుల నుంచి దిగ్గజ బ్యాటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ.. అంతకుముందే స్పిన్ లెజెండ్ రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోవడానికి కారణం గంభీర్ అనే ఆరోపణలు ఉన్నాయి. పొమ్మనలేక పొగబెట్టినట్లుగా సీనియర్లను వెళ్లగొట్టాడని.. రోహిత్ నుంచి టెస్టు, వన్డే కెప్టెన్సీ శుబ్‌మన్ గిల్‌కు దక్కడంలో గంభీర్ కీలకమనే విమర్శలు వచ్చాయి. ఇవన్నీ పక్కనపెడితే.. గంభీర్ మార్గదర్శనంలోనే గతేడాది న్యూజిలాండ్ చేతిలో టీమిండియాకు టెస్టుల్లో పరాభవం ఎదురుకావడం.. తాజాగా సౌతాఫ్రికా చేతిలోనూ చిత్తుగా ఓడటం అతడి రాజీనామా డిమాండ్లకు ప్రధాన కారణం అయ్యాయి. ముఖ్యంగా టెస్టుల్లో కీలకమైన మూడు, నాలుగు స్థానాల్లో తరచూ మార్పులు, ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యం ఇస్తూ.. స్పెషలిస్టులను పక్కనపెట్టడం, బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రయోగాలు కొంపముంచాయని మాజీ క్రికెటర్లు సైతం అభిప్రాయపడ్డారు.

### సంధి కాలం

ఈ నేపథ్యంలో గంభీర్ తన భవితవ్యంపై స్పందిస్తూ.. "టెస్టు జట్టుకు కోచ్‌గా నేను సరైనవాడినా కాదా అనేది చెప్పడం తన చేతుల్లో లేదు. దీనిపై బీసీసీఐ నిర్ణయం తీసుకుంటుంది నేను గతంలోనే చెప్పినట్లు భారత జట్టు ముఖ్యం తప్ప వ్యక్తులు కాదు. చాలా మంది న్యూజిలాండ్ చేతిలో ఓటమి గురించి కూడా మాట్లాడుతున్నారు. కానీ ఇదే యువ జట్టుతోనే నేను ఇంగ్లండ్‌లో టెస్టు సిరీస్‌లో మంచి ఫలితాలు రాబట్టిన విషయం మరచిపోవద్దు. నా కోచింగ్‌లోనే జట్టు చాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ కూడా గెలిచింది. కివీస్‌తో సిరీస్‌తో దీనిని పోల్చవద్దు. ప్రస్తుతం జట్టులో అనుభవం తక్కువగా ఉంది. ఓటమికి సాకులు చెప్పే అలవాటు నాకు ఎప్పుడూ లేదు. నిజానికి 'సంధి కాలం' అనే మాటను నేను వాడను కానీ మా పరిస్థితి ఇప్పుడు సరిగ్గా అలాగే ఉంది. ఈ టెస్టులో ఒకదశలో మెరుగైన స్థితిలో ఉన్న జట్టు ఒక 30 నిమిషాల స్పెల్‌లో కుప్పకూలింది. మన ఆటగాళ్లు ఇంకా నేర్చుకుంటున్నారు. వారికి తగినంత సమయం ఇవ్వాలి" అని గంభీర్ విజ్ఞప్తి చేశాడు.

### బీసీసీఐ నిర్ణయం ఇదే!

ఈ నేపథ్యంలో బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా? అనే ఆసక్తి భారత క్రికెట్ వర్గాల్లో నెలకొంది. ఈ విషయం గురించి బీసీసీఐ వర్గాలు తాజాగా ఎన్‌డీటీవీతో మాట్లాడుతూ.. "ఇప్పట్లో గంభీర్ స్థానాన్ని వేరే వాళ్లతో భర్తీ చేయాలనే ఆలోచన మాకు లేదు. అతడు జట్టును పునర్నిర్మిస్తున్నాడు. 2027 వరల్డ్‌కప్ వరకు అతడి కాంటాక్టు ఉంది. సౌతాఫ్రికాతో సిరీస్‌లు ముగిసిన తర్వాత జట్టు యాజమాన్యం, సెలక్టర్లతో గంభీర్ సమావేశం అవుతాడు. సంధి దశలో టెస్టు జట్టు ప్రదర్శన గురించి అతడి అభిప్రాయం ఏమిటన్నది చెబుతాడు. లోపాలు ఎలా అధిగమించాలో తన ప్రణాళికలు వివరిస్తాడు" అని పేర్కొన్నాయి. దీనిని బట్టి ఇప్పట్లో గంభీర్‌ను హెడ్‌కోచ్‌గా తప్పించేందుకు బీసీసీఐ సుముఖంగా లేదని స్పష్టమవుతోంది.



Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed at RADHIKA OFFCE PRINTERS.Near D.No. 14-784, RAJ TOWERS, KAMALANAGAR, ANANTAPUR.A.P. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343. CELL:9494741301.